## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

1. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పీఆర్‌సి బకాయిలు బాండుల రూపంలో ఇచ్చే అంశం గురించి డా.కె. లక్ష్మణ్ గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. ఆర్థిక భారంతో ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. విఆర్‌ఏల వేతనాలు పెంచాలని మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరుతూ శ్రీ సున్నం రాజయ్య గారిచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

డా.కె.లక్ష్మణ్ (మైక్ లేకుండా) : అధ్యక్షా, కొన్ని లక్షల మంది ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన విషయం ఇది.

మిస్టర్ స్పీకర్ : మీరు వేరే రూపంలో రండి.

Now, tea break for ten minutes.

(The House then adjourned at 10.49 AM)

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉ.11.40 గంటలకు సమావేశమైంది. గౌరవ ఉపసభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## 2012 – 2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక బడ్జెట్‌పై- సాధారణ చర్చ (రెండవరోజు)

MADAM DEPUTY SPEAKER: Now, general discussion on budget.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆర్థిక శాఖ మంత్రి గారు సభలో లేరు. At the outset, on behalf of BJP and on behalf of the people of Teleangana, I would like to thank our beloved Prime Minister Sri Narendra Modi Garu because he was kind enough for increasing the State share in Union Taxes. ఒక విప్లవాత్మకమైన, వినూత్నమైన నిర్ణయాన్ని ఎన్.డీ.ఏ ప్రభుత్వం తీసుకోవడం, కొత్తగా ఏర్పడిన మన తెలంగాణ రాష్ట్రానికే కాదు, దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు ఇది ఎంతో దోహదపడుతుంది. కాబట్టి ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రాల వాటా 32% నుంచి 42%కి పెంచడమంటే దీనివల్ల అన్ని రాష్ట్రాలకు కూడా సర్వ స్వతంత్రంగా వ్యవహరించడానికి, ఆర్థిక స్వేచ్ఛ ఉండే దిశగా ఒక కొత్త ఒరవడికి ఇది నాంది పలికింది. రాష్ట్రాలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి, కేంద్రం మీద ఆధారపడి పథకాలు గానీ, కార్యక్రమాలు గానీ తీసుకోవడం వల్ల వారికి స్వేచ్ఛ లేకుండా పోతున్నది. ఆ దృష్ట్యా మీరు గనుక వారికి స్వేచ్ఛనిస్తే బాగుంటుందని 1960లోనే 3వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది.

చివరికి 45 సంవత్సరాల తరువాత ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ గారు ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని సమైఖ్య స్ఫూర్తిని అంటే రాష్ట్రాలు బాగు పడితేనే దేశం బాగు పడుతుంది, రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని విశ్వసించే భావంతో వారు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరియు ప్రధానమంత్రి కలిసి "టీమిండియా" అని చెప్పారు. Irrespective of parties, we all must strive hard for the development of the States and the Nation. మనందరం కూడా రాష్ట్రాల అభివృద్ధి కోసం పాటుపడాలి, అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కూడా అభినందించారు. అభినందించడమే కాకుండా ఒక సాహసోపేతమైన నిర్ణయాన్ని మన ప్రధానమంత్రి గారు తీసుకున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ గారు గుజరాత్ రాష్ట్రానికి మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉండటం వల్ల రాష్ట్రాల బాధలు, ముఖ్యమంత్రుల బాధలు తెలిసిన వ్యక్తిగా వారు నిర్ణయం తీసుకున్నారు కాబట్టే మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రధానమంత్రి గారికి హ్యాట్సాఫ్ అని అన్నారు. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అన్ని ప్రభుత్వాలు స్వాగతించినప్పటికీ ఎందుకో మన ఆర్థిక శాఖ మంత్రి గారికి మాత్రం మన ప్రధాన మంత్రి గారిని అభినందించడానికి మనసు రాలేదు.

ఏదేమైనప్పటికి 42 శాతం ఇవ్వడమంటే.. కేంద్ర ప్రభుత్వం పన్నుల్లోని ఒక 100 రూపాయల్లో 42 రూపాయలను రాష్ట్రాలకివ్వడమని అర్థం. ఈ రోజు కేంద్ర ప్రభుత్వానికి చాలా బాధ్యతలున్నాయి. చాలా విధులు నిర్వర్తించవలసి ఉంది. ఆ మిగిలిన 58 శాతంలోనే కేంద్ర ప్రభుత్వం డిఫెన్స్, అడ్మినిస్ట్రేషన్, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీములు – ప్రత్యేకంగా కేంద్రం నేరుగా అందించే పథకాలు మొదలైన వాటిన్నింటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాలు కూడా బాగు పడాలని కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం లోని వివిధ మంత్రుల శాఖలు కూడా డెవల్యూషన్ ఆఫ్ ఫండ్స్ కారణంగా డబ్బంతా కూడా కింది స్థాయిలోకి పోతుండటం వల్ల పెద్దగా మా పాత్ర లేదనే ఆవేదనను వాళ్లు వ్యక్తం చేశారనే వార్తను కూడా మేము వార్తపత్రికల్లో చూశాము. ప్రధాన మంత్రి గారు చక్కని

నిర్ణయం తీసుకోవడం వల్ల ఈ రోజు మన రాష్ట్రానికి రూ.4వేల కోట్ల రూపాయలు అధనంగా లభించడం జరిగింది. 13 వ ఆర్థిక సంఘం నివేదిక ఆధారంగా రూ.6వేల కోట్లు రావాల్సి ఉండగా, 14 వ ఆర్థిక సంఘం నివేదిక ద్వారా డెవల్యూషన్ ఆఫ్ ఫండ్స్ మూలానా మన రాష్ట్రానికి 13వేల కోట్ల రూపాయలు రావడమనేది కేంద్ర ప్రభుత్వం మనకు అధనంగా లబ్ధి చేకూర్చిందనడంలో ఎటువంటి సందేహం లేదు. మన ఆర్థిక మంత్రి గారు గతంలో మాదిరిగానే మళ్లీ కూడా ప్రతిష్టకుపోయి రూ.1,15,689 కోట్ల రూపాయాలతో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది, which is most unrealistic and misleading. ఇచ్చినటువంటి అంకెలను పరిశీలించినట్లయితే అవన్నీ కూడా వాస్తవ విరుద్ధంగాను మరియు తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.22వేల కోట్లు ఆశించినప్పటికి అంతగా రాకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయనే భావాన్ని ఆర్థిక మంత్రి గారు బడ్జెట్ స్పీచ్‌లో వ్యక్తం చేశారు. గత 1,00,609 కోట్ల బడ్జెట్‌లో 22 వేల కోట్లు ఆశించినట్లుగా రాకపోతే 80 వేల కోట్లుగా మాత్రమే మన గత బడ్జెట్‌ను అలోచన చేసుకోవచ్చు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొనైనా సవరించిన అంచనాల మేరకు బడ్జెట్‌ను ప్రతిపాదించాల్సింది పోయి మళ్లీ కూడా ప్రాజెక్టెడ్ ఫిగర్స్ ఇవ్వడం వల్ల జరిగే పరిణామాలను మనం గమనించవచ్చు. ప్రత్యేక ఆర్థిక సహాయం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 5 వేల కోట్లు వస్తాయని ఆశించినప్పటికి కూడా రాలేదని చెప్పారు. అవును. ఆర్థిక సహాయం విషయంలో రాజ్యాంగ హోదా కలిగినటువంటి 14వ ఆర్థిక సంఘం నివేదికల మేరకు చూసినట్లయితే Telangana is supposed to be a surplus budget state. మన దేశంలో గుజరాత్ తరువాత తెలంగాణ రాష్ట్రం మాత్రమే సర్‌ప్లస్ స్టేట్‌గా ఉన్నట్లు ముఖ్యమంత్రి గారు మొన్న సభలో చాలా గర్వంగా చెప్పారు. 14 ఆర్థిక సంఘం కూడా తెలంగాణ రాష్ట్రం సర్‌ప్లస్ స్టేట్ అని మాత్రమే చెప్పింది. కానీ, ధనిక రాష్ట్రమని చెప్పలేదు. కానీ, మన ముఖ్యమంత్రి గారు మరొక అడుగు ముందుకేసి తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని పేర్కొనడం జరిగింది. తెలంగాణ ధనిక రాష్ట్రమని పేర్కొన్న తరువాత మనం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేక ఆర్థిక సహాయం కొరకు ఆశించడం ఎంతమేరకు సమంజసమాని ఆర్థిక మంత్రిగారిని అడుగుతున్నాను.

(అంతరాయం )

శ్రీ ఈటల రాజేందర్‌: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వెనుకబడిన ప్రాంతం కాదని వెనుకబడేయబడ్డ ప్రాంతమన్న విషయాన్ని మేము గతంలో అనేక సార్లు చెప్పామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అదే విధంగా ఆనాడే విఠల్ గారు కానీ లలిత్ కమిటి వాళ్లంత కూడా తెలంగాణలో మంచి ఆదాయ వనరులున్నాయని కానీ ఖర్చులో మాత్రం దీనంగా ఉన్నదని రిపోర్ట్ చేసిన విషయాన్ని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలో 14 సంవత్సరములుగా తెలంగాణ ప్రాంతం వెనుకబడేయబడ్డదే కానీ వెనుకబడింది కాదని చెప్పారు. ఆ విషయం నిజమని తెలియజేస్తూ 14వ ఆర్థిక సంఘం కూడా దానిని ఎండార్స్ చేసిందని ఆ ప్రకారం మాత్రమే చెప్పారు. కానీ, ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్రం రిచెస్ట్ స్టేట్ అని మాత్రం చెప్పలేదు.

డా.కె.లక్ష్మణ్ : అధ్యక్షా, ధనిక రాష్ట్రమని అన్నారా లేదా అనే విషయాన్ని మనం అసెంబ్లీలో వెరిఫై చేసుకోవచ్చు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

Yes. I stick to my words. సర్‌ప్లస్ బడ్జెట్ స్టేట్ అనడానికి ధనిక రాష్ట్రమనడానికి చాలా తేడా ఉంది.

(అంతరాయం )

తెలంగాణ రాష్ట్రంలో 70శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారనే విషయం మీ ద్వారానే ఈ రోజు స్పష్టమవుతున్నాయి. 70శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉంటే Telangana cannot be called as a richest state. ఈ రోజు మీరు 33 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నారు. అంటే 70 శాతం ప్రజానికం దారిద్ర్యరేఖకు దిగువన ఉంటే మనది రిచ్చెస్ట్ స్టేట్ ఎలా అవుతుంది. కానీ కొంత మంది సంపన్నులు, ధనవంతులు ఉండవచ్చు. వాళ్ల సంపదను పరిగణనలోకి తీసుకుంటే దేశం మొత్తం మీద చూసుకుంటే వాళ్లకున్న సంపద దృష్ట్యా మనం రిచ్చెస్ట్ అని అనవచ్చు. కానీ, తెలంగాణ సమాజం దానిని కోరుకోవడం లేదు. సంపదను కింది స్థాయి వరకు అందరికి వచ్చినప్పుడే, సమానంగా పంచినప్పుడే అది సమానమైన అభివృద్ధి అనబడుతుంది. కానీ, కొద్ది మంది మిలియనీర్స్, బిలియనీర్స్ అయినంత మాత్రన తెలంగాణ cannot be called as a richest state. తెలంగాణ రాష్ట్రం సర్‌ప్లస్ స్టేట్ అని నేను కూడా ఒప్పుకుంటున్నాను. సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీముల ద్వారా 14,500 కోట్ల రూపాయలు వస్తాయని ఓవర్ ఎస్టిమేట్‌తో ఆశిస్తున్నారు. కేంద్రం లో మా ప్రభుత్వం ఉన్నది. మాకు కూడా సమాచారం వస్తుంది. మేము కూడా సమాచారాన్ని రాబట్టుకుంటాము. It cannot be a one way traffic. ప్లాన్ ఎడ్యుకేషన్ వాల్యూమ్-1 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్టేట్‌మెంట్ -16 ప్రకారం తెలంగాణ జనాభ ప్రకారం 2.5 శాతం రావాలి. కానీ,

దీనిని మీరు ఓవర్ ఎస్టిమేట్ చేసుకున్నారు. అయినప్పటికి కూడా కేంద్ర ప్రభుత్వం రూ.8వేల కోట్లను ప్రభుత్వానికి కేటాయించడం జరిగింది. దాంట్లో కొంత భాగం ఇప్పటికి కూడా రావల్సి ఉంది. మీరు శాఖల వారిగా కండీషన్స్‌ను సాటిస్‌ఫై చేసి పంపించినట్లయితే బ్యాలెన్స్ కూడా వచ్చే అవకాశం ఉంది. దానిని మీరొకసారి రెక్టిఫై చేసుకోండి. 13 వ ఆర్థిక సంఘం నివేదిక ప్రకారం రూ. 3,250 కోట్లు రావాల్సి ఉండగా 1,600 కోట్లు మాత్రమే వచ్చాయి. అవును అది నిజమే. దీంట్లో కూడా ఎక్కువ భాగం స్థానిక సంస్థలకు చెందాల్సి ఉంది. ఆనాడు సమైక్య రాష్ట్రంలో స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించనందు వల్ల కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను మనం రాబట్టుకోలేకపోయాము. ఈ లూప్ హోల్స్, ల్యాప్సెస్‌ను ఏవిధంగా సరిచేయాలనే వాటిపై దృష్టి కేంద్రీకరించండి. ప్రభుత్వం మనకు కొన్ని ఎరియర్స్ రావాలని చెప్పింది. తప్పకుండా రావాల్సిన అవకాశముంది. అవకాశముంటే తప్పకుండా రావాల్సిన ఎరియర్స్‌ను తీసుకోవాలి. మనకున్న ఆదాయ వనరులన్నింటిని పరిశీలించినట్లయితే గత సంవత్సరం బడ్జెట్‌లో నవరణలన్నింటిని పరిశీలించినట్లయితే ఈ బడ్జెట్ కూడా పెద్దగా మనం ఆశించినట్లేమి లేదు. ప్రణాళికేతర వ్యయమే రూ. 63,306 కోట్లుగా ఉంచబడింది. Anything above 50 percent and after 50 percent non plan అనేది does not sound good and it is not healthy economics. 50 శాతానికి మించిన దానిని నాన్‌ప్లాన్‌లో పెట్టడంవల్ల అభివృద్ధి అనేది ఆశించిన మేరకు జరగదనేది గుర్తించాలని కోరుతున్నాను. ఈ బడ్జెట్ ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు కూడా భరోసా ఇవ్వలేకపోయింది. రాష్ట్ర ఆదాయ వనరులు పెంచే దిశగా ఆలోచించకుండా కేంద్రం నుంచి వచ్చే నిధుల, పన్నుల గురించే ఆలోచించడమనేది తప్పుదారి పట్టించడమవుతుంది. FRBM విషయంలో కేంద్రానికి 3.0 శాతానికి మించిన అవకాశం ఉండగా మనకు కూడా FRBM 3.0 శాతానికన్నా ఎక్కువగా వచ్చే అవకాశం ఎందుకు ఉండదని ఆర్థిక మంత్రి చెప్పారు. FRBM లో కూడా మీరు ఓవర్ ఎస్టిమేట్ చేశారు. GSDP లో 3 శాతానికి మించి కూడా ఉండకూడదనే విషయాన్ని చాలా స్పష్టంగా చెబుతూ 2004లోనే చట్ట ప్రకారం టార్గెట్స్‌ను ఫిక్స్ చేయడం జరిగింది. కానీ, దీనిలో రిలాక్సేషన్ కావాలని కోరడంలో ఔచిత్యం లేదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు, పెద్దలు జానారెడ్డి గారు స్పష్టంగా There is no meaning in demanding 3.0 to 3.49 లేదా 3.5 చేసుకోవడానికి ఆస్కారం లేదని చెప్పారు. ఈ రోజు బీమార్ స్టేట్స్ అయినటువంటి బీహార్, ఉత్తర్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో కూడా 3.0 శాతం కన్నా ఎక్కువగా అప్పులు తీసుకునే అవకాశం లేదు. ఆ విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉన్నది. 14 వ ఆర్థిక సంఘం కేంద్రాన్ని రాష్ట్రాలకు ఇచ్చే పన్ను నిధులను మీరు 32-42శాతంకు పెంచినందున రాష్ట్రాలకిచ్చేటువంటి 66 సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీముల్లో కనీసం 33 స్కీములను తీసేయమని స్పష్టంగా చెప్పినప్పటికి ప్రధాన మంత్రి గారు ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, రాష్ట్రాలు బలోపేతం కావాలని ఏక కాలంలో ఇవ్వన్ని పథకాలను రద్దు చేయమని కేవలం నామమాత్రంగా కొన్ని పథకాలను మాత్రమే కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. 14వ ఆర్థిక సంఘం కేంద్రాన్ని రాష్ట్రాలకిచ్చే 33 స్కీములను వదులుకోవాలని చెప్పినప్పటికి కేంద్రం ఆ విధంగా చేయకుండా మనకు ఇంతగా వెసులుబాటు కల్పించింది. రాష్ట్రం ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలి మరియు స్వీకరించాలి.

శ్రీ కె. తారక రామారావు (పంచాయతీరాజ్ శాఖ మంత్రి): అధ్యక్షా, కేంద్రం ప్రభుత్వం ఏవిధంగా డెవల్యూషన్ పెంచిందని, డెవల్యూషన్ పెరిగిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు ఏవిధంగా చేయాలనే విషయాన్ని లక్ష్మణ్ గారు చాలా చక్కగా చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మా పంచాయతి రాజ్ డిపార్ట్‌మెంట్‌కు అన్ని శాఖల కన్నా చాలా పెద్ద దెబ్బతగిలిందని, మాకు ఇది శరాఘాతంగా పరిణమించిందనే విషయాన్ని లక్ష్మణ్ గారికి నా అనుభవ పూర్వకంగా చెబుతున్నాను. పేరుకు డెవల్యూషన్ ను పెంచారు. కానీ, పంచాయతి రాజ్ డిపార్ట్‌మెంట్‌లో గ్రామీణాభివృద్ధికి అత్యంత కీలకమైన కొన్ని పథకాలను తీసివేయడం జరిగింది. BRGF (Backward Region Grant Fund) ద్వారా తెలంగాణలోని 9 జిల్లాకు నిధులు వచ్చేవి. కానీ, మొత్తంగా దీనిని తీసివేసారు. RGPSA (Rajiv Gandhi Panchayati Raj Swashaktikaran Abhiyan) కింద తెలంగాణరాష్ట్రంలోని గ్రామ పంచాయతీల నిర్మాణానికి, సిబ్బంది శిక్షణ కొరకు, ఇ-పంచాయతీల కొరకు నిధులు వచ్చేవి దానిని కూడా తొలగించారు. 'నేషనల్ రూరల్ డ్రింకింగ్ వాటర్' ప్రాజెక్టును కూడా మొత్తానికి మొత్తంగా తీసివేయడం జరిగింది. PMGSY ను కూడా దాదాపుగా కుదించివేయడం జరిగింది. ICDS ద్వారా మహిళలకు, పిల్లలకు సంబంధించిన కార్యక్రమానికి 53శాతానికి పైగా బడ్జెట్ అలకేషన్ ను తగ్గించారు. 'సర్వ శిక్ష అభియాన్' ను కూడా పూర్తిస్థాయిలో కుదించివేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచిందని, డెవల్యూషన్‌ను పెంచిదని మీరు చెబుతున్నారు. కానీ , కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో తీసుకునే సంప్రదాయం లాగానే ఇచ్చిన దానికన్నా ఎక్కువ తీసుకుందే కానీ

మనకు వచ్చిందేమి లేదు. Please use your good offices అని మిమ్మల్ని కోరుతున్నాను. ICDS విషయంలో ముఖ్యమంత్రి గారు వెంకయ్య నాయుడు గారితో మాట్లడటం జరిగింది.

12.00  మ. Please use your good services. వెంకయ్య నాయుడు గారు చెప్పారు. కెసిఆర్‌గారు బాధ్యత గల వ్యక్తులతో మాట్లాడారు. తప్పకుండా ఐసిడిఎస్‌లో బడ్జెట్ పెరిగే విధంగా Please use your good services/ good offices.

డా. కె. లక్ష్మణ్‌ః రాష్ట్ర ప్రజల మేలు కోసం బిజెపి పార్టీ అన్ని విధాల సహకరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రాలకు నిధులు కేటాయించేటప్పుడు ఏ రాష్ట్రానికి ఏ కార్యక్రమం ముఖ్యమైనదనే విషయాన్ని ఆ రాష్ట్రాలు విశ్లేషించుకోవాలి. ఆ విధంగా విశ్లేషించుకొని కేంద్రాన్ని నిధులు కోరాలి. ఆ విధంగా మీరు చేస్తున్నారా? అవసరముందంటే, In the larger interest of the Telangana State, we will bring it to the notice of the concerned.

కేంద్రం తెచ్చిన ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. మన రాష్ట్రానికి ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ వల్ల మన రాష్ట్రానికి ఎంతో మేలు జరిగింది. తెలంగాణ రాష్ట్ర జనాభా బిపిఎల్ క్రింద ఉన్నవారు 2.02 కోట్లుగా చూపించారు. వైట్ రేషన్ కార్డ్స్ పంపిణీ చేసిన వారికి కుటుంబంలో ఎంత మంది ఉన్నా ఒక్కొక్కరికి ఆరు కేజిల బియ్యం చొప్పున ఎంతమందికైనా ఇస్తామన్నారు. బియ్యం కేజి రూపాయికి ఇవ్వడం వల్ల ఎంత ఆర్థిక భారం పడుతుందో ఒకసారి ఆలోచన చేయండి. అందులో ఎంత రిలీఫ్ దొరికిందో ఒకసారి గమనించండి. ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ వల్ల కేంద్ర ప్రభుత్వం 1.90 కుటుంబాలకు లబ్ధిదారులకు ఈ కార్డు హోల్డర్సు అందరికీ 5 Kg per month per head at the rate of Rs.3 Kg బియ్యం మన రాష్ట్రానికి ఇవ్వడం జరుగుతుంది. బయట మార్కెట్‌లో బియ్యం కేజి రూ.26లు ఉంది. దానికి ఎంత సబ్సిడీ పర్ హెడ్ లెక్క చేస్తే చాలా అవుతుంది. కేంద్ర నేరుగా 1.90 కార్డు హోల్డరుకు ఇస్తుందంటే ఒకసారి ఆలోచన చేయండి. కేంద్రం ఇచ్చే సబ్సిడీ చూస్తుంటే ...............

శ్రీ ఈటల రాజేందర్ః మనకు గతంలో పర్ ఆనమ్ 14 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వచ్చేది. ఫుడ్ సెక్యూరిటీ యాక్టు ప్రకారం 5 కేజీలు పెంచిన తరువాత 5 లక్షల పై చిలుకు మాత్రమే వచ్చే ఆస్కారమున్నది. మీరు చెప్పినట్టుగా 1.9 కోట్లు మందికి మాత్రమే ఇస్తున్నారు. గతంలో ఇదే హెడ్ క్రింద రూ.950 కోట్లు ఖర్చు పెడితే తెలంగాణ ప్రభుత్వం రూ.2200 కోట్లు ఖర్చు పెడుతుంది. అనేక స్కీముస్లో కేంద్రం డైరెక్ట్ ట్యాక్సులో బెనిఫిట్ చేసింది. కేంద్రం కొన్నింటిలో కుదించినప్పటికీ, ఏ ఒక్క ప్రజా రంజకమైన వెల్ఫేర్ యాక్టివిటీస్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా తగ్గించలేదు. మీరు ఏమైతే కుదించారో, వాటిని కూడా సంక్షేమ రంగాన్ని ఆపవద్దని అనుకున్నాము. అదొక్కటే కాదు ఇంకా చాలా ఉన్నాయి.

డా. కె. లక్ష్మణ్‌ః నేను మాట్లాడడం పూర్తి అయిన తరువాత మంత్రిగారిని రియాక్ట్ అవమనండి. వారు చెప్పింది మేము విన్నాము. నేను కాదనడం లేదు. Now the time has come for me to enlighten. మీరు రూ.2200 కోట్లు ఇస్తున్నారు. కాదనడం లేదు. మేము(కేంద్రం) ఇచ్చే దాని ప్రకారం లెక్కలు వేస్తే రూ.2500 కోట్లు అవుతుంది. మొన్న బడ్జెట్‌లో కూడా మీరు అలకేట్ చేసింది రూ. 2200 కోట్లు. నిజంగా ఆరు కేజీల బియ్యం ఇవ్వాలంటే ఎంతవుతుందో ఆలోచన చేయండి. రూ.2200 కోట్లు ఏమాత్రం సరిపోదు. ఒక సంవత్సరానికి కుటుంబంలోని వారందరికీ ఇవ్వాలంటే రూ.3200 కోట్లు అవుతుంది. రూ.1000 కోట్లు తక్కువ కేటాయించారు. రేషన్ కార్డుల ఎంక్వైరీ జరుగుతుంది. రేషన్ కార్డులను కుదిస్తారా? బియ్యంలో కోత పెడతారా? చౌక బియ్యం పంపిణీ చేసే ప్రయత్నం చేస్తారా? రూ.1000 కోట్ల లోటు ఎలా భర్తీ చేస్తారు. దాని గురించి మంత్రిగారు క్లియర్‌గా చెప్పాలి.

ఈ బడ్జెట్ అంతా ఊహల బడ్జెట్. ప్రజలను ఊహాలోకాలకు తీసుకెళ్లే బడ్జెట్. ఇన్ని తెలిసినా, రూ.20000 కోట్లు పై చిలుకు వస్తుందనే ఆశతో ఆలోచనతో రూ.1.15 వేల కోట్లతో బడ్జెట్ పెట్టడం జరిగింది. గత ప్లాన్ బడ్జెట్‌లో రూ.48వేల కోట్లు పెట్టారు. మీరు చెప్పిన విధంగా కొన్ని రాలేదు. భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి రూ.6500 కోట్లు పొందుపరిచారు. ముఖ్యమంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. కొన్ని కారణాల వల్ల కొత్తగా ఏర్పడిన రాష్ట్రం వల్ల ఆశించిన మేరకు భూముల విలువ పెరగలేదని అందువల్ల మేము వాటిని అమ్మలేదని అన్నారు. ప్లాన్ బడ్జెట్‌లో ఖర్చు పెట్టింది మాత్రం not more than 25,000 crore. ఇంత కుదింపు ఎందుకు జరిగింది? is it not misleading? నేను గతంలో శాసనసభలో ఉన్నాను. చూశాను. బడ్జెట్ పెట్టినప్పుడు ఒక్క రూపాయి తేడా లేకుండా బడ్జెట్ ఎస్టిమేట్సు, రివైజ్డ్ ఎస్టిమేట్సు సభ ముందు పెట్టండి. పదిహేను రోజుల ముందు కూడా కనీస సవరణలు లేదనుకుంటున్నారంటే, సభను మిస్‌లీడ్ చేయడం కాదా? రివైజ్డ్ ఎస్టిమేట్సు సభ ముందు పెట్టండి. దాచవలసిన అవసరం లేదు. ఇది మంచి పద్ధతి కాదు.

ఎడ్యుకేషన్ విషయంలో 2014-15లో రూ.10973 కోట్లు, 2015-16లో రూ.11241 కోట్లు. just a mere increase of 3%. అది కూడా మీరు పెంచిన బడ్జెట్ ప్రకారం చూస్తే అది ఇంకా వాస్తవంగా తక్కువ . కాబట్టి మీరు ఏ ఎడ్యుకేషన్ ఆశిస్తున్నారో, ప్రజలకు నాణ్యమైన ఉచిత నిర్బంధ విద్యను ప్రస్తావించినప్పుడు ఒక నెగెటివ్‌గ్రోత్ విద్యా రంగం పట్ల ఉందని భావించవలసి వస్తుంది. కనీసం Kothari Commission చాలా స్పష్టంగా స్టేట్ బడ్జెట్ 30 శాతం ఉండాలని, యూనియన్ బడ్జెట్ కనీసం 10 శాతం ఉండాలని సిఫారసులు చేసింది. బంగారు తెలంగాణ నిర్మాణం అనుకున్నప్పుడు తెలంగాణలో నూటికి 45 శాతం మంది నిరక్షరాస్యులున్నారు. వారందరికి విద్యావకాశాలు కల్పించాలి. పేదలు, దళితులు అనే తేడా లేకుండా విద్యను అందుబాటులోకి తీసుకురావాలంటే ఎడ్యుకేషన్ మీద మన కృషి ఎంత ఉండాలో మంత్రిగారు ఒకసారి ఆలోచన చేయాలి. ఎందుకంటే ప్రభుత్వానికి ఐదు సంవత్సరాలు అధికారం ఉంటుంది. కొత్త ప్రభుత్వం, కొత్త రాష్ట్రం, కొత్త పార్టీ అధికారంలో ఉంది. మీకు ఐదు బడ్జెట్‌లు పెట్టే అవకాశం ఉంది. చివరికి ఆఖరి సంవత్సరం ఎలక్షన్లు ముందు పెట్టే బడ్జెట్ పరిగణనలోకి తీసుకునే అవకాశమే లేదు. ఆర్థిక మంత్రిగారికి ఇప్పటికే రెండు అవకాశాలు అయిపోయాయి. ఇంకా మీరు గ్రౌండింగ్ స్టేజిలోనే ఉన్నారు. కొన్ని పథకాల గురించి కేజి టు పీజి పరిశోధిస్తున్నాము, పరిశీలిస్తున్నామని అంటున్నారు. ఒక కాన్సెప్ట్ పేపర్‌తో రావాలని అనుకుంటున్నారు. మనం అనుకున్న విధంగా కాలం మన కోసం ఆగదు. ఇటువంటి విషయాలలో ఖచ్చితంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. లేదంటే మన పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం సడలే ప్రమాదం ఉంది. ఉచిత నిర్బంధ విద్య అమలు చేయాలన్నప్పుడు, తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద పరిగణనలోకి తీసుకుంటే 70 శాతం మంది బిపిఎల్‌లో ఉన్న వారు కనీస విద్యకు నోచుకోని వారు 45 శాతం మంది ఉన్నప్పుడు ఏ రకంగా ఈ రంగం పట్ల దృష్టి ఉండాలి. మీరు చెప్పినట్టుగా ఉన్నత విద్య విషయంలో కూడా యూనివర్సిటీలు, ఉస్మానియా క్యాండెట్ అని చెప్పుకునే మాకు కూడా ఆవేదన కలుగుతుంది. యూనివర్సిటీ ప్రొఫెసర్లు టీచింగు స్టాఫ్‌కు శాలరీస్ ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. పెన్షన్లు గత ఫిబ్రవరి నెలకు అందని పరిస్థితి ఉంది. పెంచిన బడ్జెట్‌లో కూడా కేవలం వారికి జీతాలు చెల్లించడానికి సరిపోయే పరిస్థితి.

హయ్యర్ ఎడ్యుకేషన్‌లో కూడా మార్పులు తీసుకు వచ్చి నాణ్యమైన విద్యను తీసుకువచ్చి ప్రభుత్వం ముందుకు పోవాలని ఆలోచన చేయాలి. 130కిపైగా ఇంజనీరింగు కాలేజీలు ఉన్నత విద్యకు సంబంధించి పౌల్ట్రీ ఫామ్, డెయిరీ ఫామ్‌లలో పెట్టడం వల్ల, అక్కడ నుండి వచ్చే విద్యార్థులు దేశం మొత్తం మీద ఆ కాంపిటేటివ్ ఫీల్డ్‌లో తట్టుకోలేక పోతున్నారు. అందుకే నాణ్యత లేదు కాబట్టి నిజంగా ఎన్ని పౌల్ట్రీ ఫామ్‌లలో ఇంజనీరింగు కాలేజీలు నడుస్తున్నాయి? మేము వాటిని సపోర్టు చేయడం లేదు. అటువంటివాటి మీద యాక్షన్ తీసుకోండి. ఆ నెపంతో ఈ రోజు ఉన్నత విద్యను నోచుకోని వర్గాలకు, ప్రజలకు ఏ రకంగా మనం జవాబు చెబుతాము. తప్పులు జరిగి ఉన్నట్లయితే సరిదిద్దండి. దానిని స్ట్రెంగ్తెన్ చేయండి. 13ం కాలేజీలు మూత పడే పరిస్థితి వస్తుందంటే ఏమనాలి? ఒక యూనివర్సిటీలలో కూడా టీచింగ్ స్టాఫ్ లేరు. దానికున్న గైడ్ లైన్స్ ప్రకారం even they can opt for some other universities. గ్రౌండ్ లెవెల్‌లో అటువంటి కాలేజీలుంటే సరిదిద్దండి. కేవలం ఫీజు రీఇంబర్స్‌మెంట్ కోసమే అంటే చర్యలు తీసుకోండి. అంతేకాని ఈ రోజు మన తెలంగాణ లోని అన్ని విశ్వ విద్యాలయాలలో టీచింగ్ స్టాఫ్ లేరు. 50 శాతం పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. నాన్ టీచింగ్ స్టాఫ్ ఖాళీలున్నాయి. కొన్ని డిపార్ట్‌మెంట్సులో ప్రొఫెసర్లు లేరు. ఉన్న వారు రిటైర్ అవుతున్నా, ఆ ఖాళీలు అలాగే ఉంటున్నాయి. కాలేజీలో పాలక మండళ్లు లేవు. యూనివర్సిటీలకు కొత్త చట్టం తెస్తామంటున్నారు. ఇప్పటికి పది నెలలైంది. అందరూ మన వైపు చూస్తున్నారు. ఎటువంటి విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రయత్నం చేస్తుంది ఈ ప్రభుత్వం . దీనిపై తీవ్రంగా ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒకప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ చదివారంటే చాలా గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఉండేది. ఈ రోజు పరిస్థితి చాలా దారుణంగా ఉందని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

విద్యుచ్ఛక్తికి సంబంధించిన విషయంలో కూడా రూ.1.6 వేల కోట్లు ఒకవైపు ప్రభుత్వం 2018వరకు 20వేల పై చిలుకు మెగావాట్లు ఉత్పత్తి చేయాలని విజన్ ఉంది. దానికి కావలసిన విధంగా మన బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ కాకపోతే ఉత్పత్తి ఏ రకంగా సాధ్యమవుతుంది.

12.15 మ. టిఎస్ జెన్కోతో మీరు ఆరువేల మెగావాట్లకు ఎంఓయు చేసుకున్నారు. తెలంగాణ జెన్‌కోకు ఈరోజు కనీసం రూ.40,000 కోట్లు కావాలి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకున్నట్లయితే మీరు ఏ రకంగా ఆరువేల మెగావాట్లకు ఫండింగ్ అరేంజ్‌మెంట్స్ చేస్తున్నారు, ఏ రకంగా వాటిని పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నారు? దానికి సరిపోయే ఈక్విటీని ఈ రాష్ట్ర ప్రభుత్వం వారు జత చేస్తున్నారా లేదా? విద్యుత్‌కు దాదాపు రూ.2,200 కోట్లు సబ్సిడీ కావలసిన అవసరం ఉంది. కానీ ఈ రకమైన నామమాత్రపు కేటాయింపు

విద్యుత్ సమస్య పరిష్కారం కాదు. విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి మనకున్న సమయం సరిపోదు. విద్యుత్ సమస్య వల్ల ఒకవైపు రైతులు మరోవైపు పరిశ్రమలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని మనం గమనిస్తున్నాము. పరిశ్రమలు బాగు పడాలన్నా, రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారాలన్నా విద్యుత్ రంగానికి ఇంకా కేటాయింపులు పెంచాలి. దానిపై దృష్టిని పెట్టి నిధులను రాబట్టుకునే ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. మేడ్ ఇన్ తెలంగాణ, మేడ్ ఇన్ ఇండియా-మంచి స్లోగన్, కాదనడానికి లేదు. క్యాపిటల్ అవుట్ లే ఫర్ ఇండియా ఫర్ ఇండస్ట్రీ 2014-15 లో రూ.5.8 కోట్లు అయితే, ఈ సంవత్సరం బడ్జెట్ అంచనాలలో రూ.6.5 కోట్లు పెట్టారు. ఈ మీగర్ అమౌంట్ సరిపోతుందా? ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఈ పరిశ్రమలల స్థాపన ద్వారా దాదాపు 10 లక్షల ఉద్యోగాలను కల్పించేటువంటి అవకాశం ఉంటుందని మీరే చెప్పారు. కానీ ఆ దిశలో ఈ బడ్జెట్ లేదనే అంశాన్ని నేను భావిస్తున్నాను. అలాగే ఐటిఆర్. దాదాపు 15 లక్షల మందికి ఉద్యోగాలను కల్పించేటువంటి ఐటిఆర్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా ఆమోదం తెలిపింది. కానీ ఈ నాలుగు జిల్లాలలో ల్యాండ్ అక్విజిషన్, దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి మనం తీసుకున్న చర్యలు ఏవి? మీరు చెప్పినట్లుగా కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పించేటువంటి అంశం ఇది. దీని పట్ల కూడా దృష్టి సారించి తీరాలి. ఇంకొక విషయం - నిమ్జ్ (నేషనల్ ఇన్వెస్టిమెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్) GOI has already accorded approval for setting up of NIMZ. మెదక్ జిల్లాలో దాదాపు 5 నుంచి 6 వేల హెక్టార్ల భూమి దీనికి కావాలి. ఈ 5, 6 వేల హెక్టార్ల కోసం మ్యానుఫ్యాక్చర్ సెక్టారును మనం పెంచుకోవాలి అనుకున్నప్పుడు, జిడిపి మ్యానుఫ్యాక్చర్ సెక్టారు పెరిగే అవకాశం ఉన్నప్పుడు, నిమ్‌ను ఒక ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ టౌన్ షిప్‌గా మార్చడానికి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయడానికి తీసుకున్న చర్యలు ఏంటి? The estimated investment flow to each NIMZ is expected to be around Rs.30,000 crore. ఏ రకంగా దానిని మొబిలైజ్ చేయదలచుకున్నారు. ఏ విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయదలచు కున్నారు? దీనికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? రాష్ట్ర ప్రభుత్వం, ఒక్కొక్క నిమ్జ్ ద్వారా మూడు లక్షల మందికి ఉపాధి కల్పించడానికి ముందుకు రావాలి. దీనికి సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకున్నారు. ఈ నిమ్జ్‌కి సంబంధించి ల్యాండు అక్విజిషన్ ఎంతవరకూ జరిగిందో మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను ఈరోజు రాష్ట్రానికి సంబంధించి నటువంటి అప్పు దాదాపు రూ.80,000 కోట్లు చేరిందని సమాచారం. ఉమ్మడి రాష్ట్రంలో మొత్తం అప్పు దాదాపు రూ. 1,48,000 కోట్లు అయితే రాష్ట్ర విభజన తరువాత ఆస్తులు, అప్పులు పంపిణీలో భాగంగా తెలంగాణకు దాదాపు రూ. 61, 711 కోట్లు అప్పుగా లభించింది. 90 శాతం డిసైడ్ అయింది, ఒక 10 శాతం అందులో ఏమైనా తేడా ఉంటే ఉండవచ్చు. జూన్ నుంచి మన ప్రభుత్వం వచ్చిన తరువాత వివిధ సంస్థల నుంచి తీసుకున్న అప్పులు అన్నీ జత చేస్తే, సుమారు రూ.80,000 కోట్లకు వస్తుంది. అప్పులు మీద వడ్డీ 10 శాతానికి కనుక మించి నట్లయితే, ఎఫ్ఆర్‌బిఎం చట్టం ద్వారా కూడా మనం నిధులు తెచ్చుకోవడం సాధ్యం కాదు అనే విషయం కూడా మంత్రిగారికి తెలుసు. కాబట్టి ఏ రకంగా చూసిన ప్పటికీ, ఈ లెక్కలు, అంచనాలు ఏ మాత్రం సరితూగడం లేదు.రెగ్యులేషన్ ఆఫ్ ప్రాపర్టీస్ విషయంలో, గత బడ్జెటులో కేటాయించిన రూ.6,500 కోట్లే సాధ్యం కాలేదు. ఈ సారి రూ.13,500 కోట్లు పెట్టారు. ఇది ఎలా సాధ్యం? అంటే ఉన్నట్టుండి భూమి పెరిగింది అనుకుంటున్నారా, భూమి విలువ పెరిగింది అనుకుంటున్నారా లేదా ఆర్టిఫిషియల్ భూమిని ఏమైనా క్రియేట్ చేస్తున్నామా? ప్రజలలో విశ్వాసం కలిగించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటే తీసుకోవచ్చు కాని ప్రజలే ఇన్వెస్టుమెంటు చేయడానికి ఎందుకు వచ్చే విధంగా, ఆ రకమైన వాతావరణాన్ని మనం ఎందుకు కలిగించలేకపోతున్నాము ఈ రూ.13,500 కోట్లు కూడా ప్రాక్టికల్‌గా పాసిబుల్ కాదని మంత్రి గారు కూడా ఒప్పుకుంటున్నట్లు మేము భావిస్తున్నాము. గతంలో చెప్పినట్లుగానే రూ.5000 కోట్లు స్పెషల్ ప్యాకేజీకి సంబంధించి పెట్టాము అన్నారు, మళ్ళీ అది రాలేదు అన్నారు. ఈసారి మళ్ళీ రూ. 2,950 కోట్లు బడ్జెటులో పొందుపరచడం జరిగింది. ఈ బడ్జెటులో చాలా అంశాలలో చాలా స్పష్టమైన వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. వ్యవసాయానికి సంబంధించిన విషయంలో ప్రణాళికా బడ్జెటులో రూ.1035 కోట్లు, ప్రణాళికేతర బడ్జెటు రూ.4,500 కోట్లు అన్నారు. అంటే గతంలో 2.93 శాతం ఉంటే ఇప్పుడు 2.10 శాతం అన్నమాట. అంటే వ్యవసాయానికి సంబంధించిన బడ్జెటు తగ్గింది. 50 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవించే రాష్ట్రం మనది. అందులో తెలంగాణలో వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన రైతులు ప్రధానంగా బోరు బావుల మీద ఆధారపడి వ్యవసాయం చేసే పరిస్థితి ఉంది. మిగతా రాష్ట్రాలతో పోల్చినట్లయితే మనకు ఈ వ్యవసాయ వ్యయం పెరుగుతున్నది, ఆ రకంగా మనకు గిట్టుబాటు కూడా

తక్కువగా వస్తుంది. అంటే ఈ రోజు వ్యవసాయం నుండి క్రమేణా డైవర్టు అయ్యే పరిస్థితి పెరుగుతోంది. కాబట్టి దానిని పరిగణనలోనికి తీసుకొని వ్యవసాయాన్ని పెంపొందించడానికి బడ్జెటును పెంచాలి కానీ ఈ రకంగా కోతలు విధించడం భావ్యం కాదు. ఇది చాలా అన్యాయం. అలాగే తెలంగాణలో విత్తన భాండాగారం అన్నారు, సీడ్ బౌల్ ఫర్ ఇండియా అన్నారు. సంతోషం. మేము కాదు అనడం లేదు. కానీ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయకుండా వితన భాండాగారంగా తీర్చి దిద్దుతామని దేశం వ్యాప్తంగా విత్తనాలను సరఫరా చేసామని చెపుతున్న ప్రభుత్వం, వితన ఉత్పత్తికి కేవలం రూ.37.61 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఇది ఎలా సాధ్యం అవుతుంది. రెండవది రైతుల రుణ మాఫీకి సంబంధించి రూ.17,000 కోట్లుగా నిర్ధారించడం జరిగింది. ఇందులో మొదటి విడతగా రూ.4,500 కోట్లు, రెండవ విడతగా రూ.4,250 కోట్లు అని బడ్జెట్‌లో చూపించడం జరిగింది. నేను ఈ విషయాన్ని స్పష్టంగా అడుగుతున్నాను బ్యాంకర్లకు చెల్లించే దాంట్లో వడ్డీ అంశం గురించి ప్రస్తావించలేదు. కనీసం రూ.200 నుంచి 300 కోట్లు వడ్డీ రూపేణా భారం పడే పరిస్థితి ఉంది. ఇది బడ్జెటులో ఎక్కడా కూడా రిఫ్లెక్టు కావడం లేదు. అలాగే ఆహార భద్రతకు కూడా 30,462 కోట్లు ప్రణాళిక సిద్దం చేస్తామని చెబుతున్నారు. కాని దానికి సగటుణ సంవత్సరానికి రూ. 6,092 కోట్లు కేటాయిస్తే, ఈ బడ్జెటులో మీరు కేటాయించింది రూ.2,200 కోట్లు మాత్రమే. ఆహార భదతకు రూ.30,000 కోట్లు అని మీరే అంచనాలు చేసి, కనీసం రూ.6000 కోట్లు ప్రతి సంవత్సరానికి అవసరం అయితే, ఈ సంవత్సరం మీరు పెట్టింది రూ.2,200 కోట్లు మాత్రమే. క్రాప్ ఇన్స్యూరెన్సు క్రింద రూ.105.13 కోట్లు మాత్రమే కేటాయించారు. కాబట్టి వ్యవసాయం పట్ల అనుకున్న విధంగా కేటాయింపు లేదు.

అధ్యక్షా, హౌసింగ్ స్కీంకి సంబంధించి రూ.831 కోట్లు మాత్రమే కేటాయించారు. గత బడ్జెటులో కూడా హౌసింగ్ స్కీం క్రింద డబ్బు ఖర్చు పెటిన దాఖలాలు లేవు. ఎస్‌సి/ఎస్‌టి సబ్ ప్లాన్ క్రింద గౌరవ మంత్రి శ్రీనివాస్ యాదవ్ గారి నియోజకవర్గంలో హౌసింగ్ స్కీంను ప్రారంభించారు. కానీ ఎస్‌సి/ ఎస్‌టి సబ్ ప్లాన్ క్రింద హౌసింగ్ కు వున్న నిధులను ఎక్కడా ఉపయోగించడం లేదు. హైదరాబాదులో జిహెచ్‌ఎంసి పరిధిలో దాదాపు 1440 స్లమ్స్‌ని గుర్తిస్తే, 450 కి పైగా స్లమ్స్‌లో 40% పైగా ఎస్‌సి జనాభా ఉన్నారు. ఒకసారి ఊహించండి. సొంత ఇళ్ళు అనేది వీరందరికి ఒక కల. ఈరోజు శ్రీనివాస యాదవ్ గారి నియోజక వర్గంలో ఈ పనులను చేపట్టారు, వేరే ప్రాంతాలలో ఎందుకు చేయలేదు. వాటికి డిమాండు వుంది. గతంలో ఇందిరమ్మ ఇళ్ళలో అవినీతి, అవినీతి, అవకతవకలు, సిబిసిఐడి ఎంక్వయిరీ జరుగుతున్నది, రిపోర్టు వచ్చిన తరువాత దానిమీద చర్యలు తీసుకుంటాము అన్నారు. రెండవ సంవత్సరం బడ్జెటు కూడా అయిపోతోంది. ఇందిరమ్మ ఇళ్ళను పూర్తి చేయడానికి ఎంత డబ్బు అవసరం అవుతుంది, ఎంత డబ్బు ఖర్చు పెడితే అవి పూర్తి అవుతాయి? అలాగే రెండు పడకల గదులు, హాలు, కిచెన్ దీనిని సాకారం చేయడానికి మీరు ఈ బడ్జెటులో కేటాయించింది రూ.831 కోట్లు మాత్రమే. రాష్ట్ర ప్రభుత్వం ప్రెస్టీజియస్‌గా తీసుకున్న పథకం ఇది. అలాగే రూ.171 కోట్లు ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ క్రింద హౌసింగ్ స్కీంకు కేటాయించినట్లు చూపించారు. కానీ ఖర్చు పెట్టింది కూడా నామ మాత్రమే. రాష్ట్రంలో పేదలకు సంబంధించిన ఇళ్ళు విషయంలో డిమాండు రోజురోజుకూ పెరుగుతుంది. 20 లక్షల మంది పేదలకు ఇళ్ళు కావాలనే డిమాండు వుంది. అంటే కనీసం మీరు చెప్పిన లెక్కల ప్రకారం రూ.5,000 కోట్లు కావాలి. దానికి అదనంగా రూ.20 లక్షలు రెట్టింపు అయ్యే అవకాశం కూడా ఉంది. సొంత ఇళ్ళు అనేది ప్రతి ఒక్కరి కల. ఆ కలను నెరవేర్చుకోవడానికి ప్రజలు పడే బాధలు వర్ణనాతీతం. మీరు ఇచ్చే నిధుల కేటాయింపులు చూసినట్లయితే రాష్ట్రం మొత్తం కూడా 20,000 ఇళ్ళకు మించి నిర్మాణం జరిగేటువంటి అవకాశమే లేదు, అదీ మీరు గ్రౌండుచేసి ఖర్చు పెడితే. ఈరోజు తెలంగాణలో 23,000 లక్షపైగా గ్రామాలు ఉన్నాయి. అంటే అందాజ్‌గా చూసినట్లయితే గ్రామానికి ఒకటి రెండు ఇళ్ళకు మించి కట్టే పరిస్థితి లేదు. ఇది ప్రాక్టికల్‌గా ఎలా సాధ్యపడుతుంది? పేద వాడి సొంత ఇంటి కలను సాకారం చేయడానికి ఈ బడ్జెటు ఏ రకంగా సపోర్టు చేస్తుందో ఒక్కసారి మీరు ఆలోచన చేయాలి. 20 లక్షల మంది లబ్ధిదారుల కల సాకారం కావాలంటే సుమారు రూ.5,000 కోట్లు ఖర్చు అవుతుంది. ఇళ్ళు పూర్తి కాలేదని, అసంపూర్ణంగా ఉన్నాయని గ్రామాలలో చాలా కంప్లెయింట్లు ఉన్నాయి దీనికి సంబంధించిణ ఆ సిబిసిఐడి రిపోర్టు ఏదైతే ఉందో దానిపై చర్యలు తీసుకోండి. కానీ ఇళ్ళు నిర్మాణ కార్యక్రమాన్ని మాత్రం దయచేసి కొనసాగించే ప్రయత్నం చేయండి. నేను ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. పట్టణాలలో ఉన్నటువంటి పేద ప్రజల దుస్థితిని వరంగల్, మహబూబ్‌నగర్‌లో చూశారు. హైదరాబాద్‌లో గుడిసెలు ఉన్న దుస్థితిని ఒకసారి గమనించాలి.

12.30 ప. ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా పే అండ్ యూజ్ టాయిలెట్స్ కోసం ఒక కుటుంబానికి రూ.40/- నుంచి రూ.50/- వరకు ఖర్చు అవుతున్నది. మనం నేల మీద ఉన్న గుడిసెల గురించి కూడా ఆలోచించాలి. This is the fate of the Hyderabad slum people. గౌరవ మంత్రి గారు పంచాయతీరాజ్ శాఖ గురించి చెప్పారు. దీంట్లో కూడా కోతలు కచ్చితంగా కనబడుతున్నాయి. వాటర్ గ్రిడ్ గురించి గత సమావేశాలలో చెప్పినదానికి ఈసారికి దాదాపు 30% మాత్రమే ఖర్చు అయినట్లుగా చెప్పారు. ఈ ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్ల జీతాలు పెంచినప్పటికీవారు సంతృప్తిగా లేరు కాబట్టి ఇంకా పెంచాల్సిన అవసరమున్నది.

వాటర్‌గ్రిడ్‌కి సంబంధించి 2014-15లో ఎంత ఖర్చు అయిందనేది చెప్పాలి. వాటర్‌గ్రిడ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నది. హరీశ్‌రావు గారి శాఖకు కేటాయింపు ఎక్కువ జరిగాయి, కేటీఆర్ గారి శాఖకు కేటాయింపులు ఎక్కువ జరిగాయని బయట అందరూ అనుకుంటున్నారు కానీ నేను అంగీకరించడంలేదు. మీరు డ్రీమ్ ప్రాజెక్టులుగా చెబుతున్న ప్రాజెక్టులకు మీరు చేసిన కేటాయింపులవలన అవి పూర్తి కావు. రాజకీయంగా చూస్తే మీరు చెప్పుకోవచ్చు కానీ వాస్తవంగా చూస్తే 2019లో మేం ఓట్లు అడిగే పరిస్థితి రాదని చెప్పారు. మీరు పెట్టిన బడ్జెట్ చూస్తే అది రాకూడదని నేను కోరుకుంటున్నాను. మీరు ఈ పథకాలను పూర్తి చేయాలి, 2019 ఎన్నికలలో ఓట్లు అడగాలి. అపుడు ప్రజలు నిర్ణేతలు అవుతారు. ఓట్లు వేయాలా, వద్దా అనేది ప్రజలు నిర్ణయిస్తారు. 26 ఉపగ్రిడ్‌లకోసం రూ.20వేల కోట్లు ఖర్చు అవుతాయని మీరు ప్రాథమికంగా అంచనా వేశారు. గత సంవత్సరం రూ.2వేల కోట్లు కేటాయించారు. అందులో రూ.1500కోట్లు గ్రిడ్ ఇన్‌టేక్ వెల్స్ కోసం కేటాయించారు. టెండర్లు పిలిచి రద్దుచేశారని మాకు సమాచారం ఉంది. మార్చి నెలాఖరుకు వచ్చాం కాబట్టి ఆ నిధులు ఖర్చు కాకుండా మిగిలిపోతున్నాయి. ఇపుడు రూ.4000కోట్లు అందుకోసం పెట్టారు. బడ్జెట్ కేటాయించినా కూడా పూర్తిగా వినియోగించకపోవడంతో క్షేత్ర స్థాయిలో ప్రయోజనం కలగడంలేదు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: లక్ష్మణ్‌గారూ, ఇప్పటికి 45 నిమిషాలు మాట్లాడారు. తొందరగా ముగించండి.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఎంత సమయమైనా చర్చిద్దామన్నారు. నేను సబ్జెక్ట్ డీవియేట్ కావడం లేదు. రూ.26కోట్లను మీరు ఎలా పూల్ చేయదలచుకున్నారు? ఈ కార్యక్రమంకోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయదలచుకున్నారా? ఎఫ్ఆర్‌బియం చట్టం ప్రకారం బడ్జెట్‌లో మూడు శాతానికి మించి మీరు అప్పులు తీసుకోవడానికి వీలులేదు. ప్రభుత్వ సంస్థ కింద తీసుకొనే ఆస్కారం కూడా నాకు కనబడడంలేదు. వాటర్‌గ్రిడ్ కోసం ప్రత్యేక బోర్డు గానీ, కార్పోరేషన్ గానీ ఏర్పాటు చేయదలచుకున్నారా? నిధులు, అప్పులు ఏ విధంగా రాబట్టదలచుకున్నారు? మేం కూడా ఆ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నాం కాబట్టి అందుకోసం ఎక్కడి నుంచి నిధులు తీసుకురావాలనుకుంటున్నారు? ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె.తారకరామారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు లక్ష్మణ్‌గారు చాలా సంస్కారవంతంగా మాట్లాడారు. ఎందుకంటే కొంతమంది సభ్యులు తాగునీరు, సాగునీరు గురించి చాలా కుసంస్కారంగా మాట్లాడారు. అటువంటిది మీరు చాలా గౌరవప్రదంగా మాట్లాడారు. మీద్వారా గౌరవసభ్యులకు ఒక విషయం చెప్పదలచుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర పగ్గాలు చేపట్టిన వెనువెంటనే ప్రధానమంత్రిగారి నుంచి ఒక ఉత్తరం వచ్చింది. మేం గుజరాత్‌లో వాటర్‌గ్రిడ్ కార్యక్రమం బాగా చేశాం, ఇతర రాష్ట్రాలు కూడా చేస్తే బాగుంటుంది. దీనివలన ప్రజలకు లాభం కలుగుతుందని భారత ప్రధాన మంత్రిగారు ఉత్తరం రాయగానే ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి మమ్మల్ని గుజరాత్‌కు వెళ్లి అధ్యయనం చేసి రావలసిందిగా ఆదేశించారు. మేం గుజరాత్ వెళ్లి ఆ కార్యక్రమం అమలు తీరుతెన్నులను ప్రత్యక్షంగా చూసి వచ్చాం. గుజరాత్‌లో ఆ కార్యక్రమం ప్రారంభించి ఎనిమిదిన్నర సంవత్సరాలైనా కూడా అక్కడ పాక్షికంగా మాత్రమే కవర్ అయింది. ఇంకా పనులు జరుగుతున్నాయి. ఆ విషయాలను గమనించి వచ్చిన తరవాత ముఖ్యమంత్రిగారికి నివేదిక సమర్పించగా మాకు రెండు విషయాలు చెప్పారు. 18 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగారు సిద్ధిపేట శాసనసభ్యులుగా ఉన్నప్పుడు సిద్ధిపేట పట్టణంలో ఇంటింటికీ నల్లాద్వారా మంచినీటిని సరఫరా చేసిన విధానాన్ని, అదే విధంగా గుజరాత్ రాష్ట్రంలో పాటిస్తున్న విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళదామన్నారు. ఆ విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు కూడా చేసుకున్నాం. మా ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 9 నెలలు మాత్రమే అయింది. ఈ ప్రాజెక్టుకు డిజైన్లు తయారుచేసేందుకు, ఇతర అవసరాలకు మొదటి ఆరు నెలల్లో ఖర్చు సహజంగా తక్కువగానే ఉంటుంది. అందుకోసం కేటాయింపులు తక్కువగా చేయడం జరిగింది. ఈ అంశంలో మేం గౌరవ ప్రధానమంత్రిగారిని స్వయంగా కలిసి మీ సూచనల మేరకే వాటర్‌గ్రిడ్ కార్యక్రమాన్ని అమలుచేసేందుకు పరిశీలిస్తున్నామని, ఈ విషయంలో కేంద్రం నుంచి సహాయసహకారాలు అందించాలని, ఈ కార్యక్రమ

ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రిగారు రావాలని కోరాం. వాటర్‌గ్రిడ్ కార్యక్రమం అమలుకు కేంద్ర ప్రభుత్వం సగభాగం ఇవ్వాలని, మిగతా సగభాగం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని చెప్పాం. దేశవ్యాప్తంగా గ్రామీణ నీటిసరఫరా విభాగానికి రూ.11వేల కోట్లు మాత్రమే కేటాయింపు ఉంది కాబట్టి ఆలోచిస్తామని చెప్పారు. వారి సూచనమేరకే ముందుకు వెళుతున్నాం కాబట్టి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఆశ పెట్టుకున్నాం. కానీ ఆ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం కుదించి రూ.3వేల కోట్లకు చేసింది. బిజెపి అధికారంలో ఉన్న రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో కూడా వాటర్‌గ్రిడ్ పథకం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. వారితోబాటు మన రాష్ట్రానికి కూడా కేంద్రం నుంచి నిధులు వస్తాయి అనుకున్నాం కానీ అక్కడినుంచి సరైన సహకారం లభించలేదు. లక్ష్మణ్‌గారూ, కావాలంటే మరో రెండు గంటల చర్చకు కూడా మేం సిద్ధం. వాటర్‌గ్రిడ్ గురించి ప్రజలకు, సభ్యులకు సంపూర్ణ అవగాహన కల్పించాల్సిన అవసరముంది. సభాపతిగారు అనుమతిస్తే ఈ సమావేశంలో ఆ అంశంపై పూర్తి చర్చ పెట్టుకుందాం. మీరు మాట్లాడుతూ రుణం విషయంలో, ఎఫ్ఆర్‌బిఎం విషయంలో ఔచిత్యమే లేదని, **3.49**శాతం గానీ, **3.9**శాతంగానీ పెంచమని అడగడంలో ఔచిత్యం లేదన్నారు. ప్రతిష్టాత్మకంగా సాగునీరు, తాగునీటి కోసం మనం ప్రయత్నం చేస్తున్నప్పుడు మీరు కూడా ఔచిత్యం లేదని అనకుండా, గౌరవ ప్రధానమంత్రిగారి సూచనలమేరకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టినందున మీరు కూడా మీ పరపతిని కేంద్రం వద్ద ఉపయోగిస్తే బాగుంటుంది. అదే విధంగా వాటర్‌గ్రిడ్‌కు సంబంధించి గౌరవ ప్రధానమంత్రిగారితో మాట్లాడి కేంద్రం నుంచి యాభై శాతం నిధులు వచ్చే విధంగా చేసినచో రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో నీరిచ్చి మరలా ఓట్లు అడిగి మరలా ఇక్కడే కూర్చుంటామని తెలియజేస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్‌: అధ్యక్షా, ప్రభుత్వం కూడా కార్యక్రమాలను ప్రాధాన్యతాక్రమంలో చేపట్టాలి. మనం కోరుకున్నది బంగారు తెలంగాణ కానీ అప్పుల తెలంగాణ కాదు. అవసరమైన మేరకే అప్పులు చేసి కార్యక్రమాలు నిర్వహించి బంగారు తెలంగాణ సాధిద్దాం. మా సహాయసహకారాలను తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తాం. మిషన్ కాకతీయకు రూ.20వేల కోట్లు అంచనా వేశారు. రాష్ట్రంలో **46,531** చెరువులలో ప్రతి సంవత్సరం తొమ్మిదివేల చెరువులలో పూడికతీత తీయడంతోబాటు పునరుద్ధరణ చేయాలి. ముఖ్యమంత్రిగారు ఈ చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని అన్ని నియోజకవర్గాలలోనూ చేపడతామని చెప్పారు. **2014-15**లో రూ.**2000**కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. ముఖ్యమంత్రిగారు రెండు రోజుల క్రితం ఎల్లారెడ్డిలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ మొత్తానికి టెండర్లు పిలిచే ప్రక్రియలోనే ఉండడంతో ఇప్పటికి రూ.**200**కోట్లు కూడా ఖర్చు కాలేదని సమాచారం ఉంది. ఇందుకు అవసరమైన రూ.**20**వేల కోట్లు ఎక్కడినుంచి తెస్తాం, అప్పులద్వారా మొబిలైజ్ చేస్తున్నారా, మరో విధంగా చేస్తున్నారా? ఎల్లారెడ్డిలో రూ.**38**లక్షలతో చెరువు పునరుద్ధరణ అంచనా వేశారు గానీ, తవ్విన తరువాత అంచనా వ్యయం కోటి రూపాయలకు పైగా అవుతుందని తెలిసింది. మంచి కార్యక్రమం ప్రారంభించినపుడు అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా పనులు చేయాలి. రూ.**35**లక్షల అంచనా అనుకుంటే అది కోటి రూపాయలకు పెరిగింది కాబట్టి పనులను పూర్తి పారదర్శకంగా చేయాలి. ఐదు సంవత్సరాలలో ఏయే కార్యక్రమాలు చేపడుతున్నారో వాటిమీద దృష్టి పెట్టి కేటాయింపులు చేసి, నిధులను సక్రమంగా ఖర్చు చేసేలా చూడాలి. కేటాయింపులను కాగితాలమీద చూపిస్తున్నా ఖర్చులు మాత్రం నామమాత్రంగా ఉంటున్నాయి.

మన రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు సుహృద్భావ వాతావరణం కల్పించకపోతే, సరైన మార్గదర్శకాలు పాటించకపోతే ఎంత ప్రయత్నం చేసినా పరిశ్రమలు రావు. Availability of infrastructure, ease of doing business, access to market and capital, availability of raw material లేకుండా పరిశ్రమలు స్థాపించినా లాభం లేదు. మౌలికవసతులలో విద్యుత్‌మీద ఎక్కువ దృష్టిపెట్టాలి. నిపుణులైన పనివారు అందుబాటులో ఉండాలి. మనకు తెలంగాణలో నైపుణ్యం కలిగినవారున్నారు. వారికి కొంత శిక్షణ ఇచ్చి నిపుణులుగా తీర్చిదిద్దాలి. మేనేజ్‌మెంట్ కార్మికుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండాలి. ఆ విషయంలో లెజిస్లేషన్ మద్దతు కూడా ఉండాలి. పరిశ్రమలదారులు మన రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాలంటే వారికి మనం భద్రత కల్పించాలి, విశ్వాసం కల్పించాలి. దానితోబాటు సేఫ్టీ అండ్ సెక్యూరిటీ మెజర్స్ తీసుకోవాలి. రాజకీయపరమైన నిర్ణయాలు కూడా వారికి అనుగుణంగా ఉంటేనే పెట్టుబడిదారులు మన రాష్ట్రానికి వస్తారు. ఐటిఐఆర్, నిమ్జ్ విషయంలో ప్రభుత్వం ఏవిధంగా ఆలోచిస్తున్నదో తెలియాలి. చివరికి సంక్షేమానికి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఈ ప్రభుత్వం విస్మరిస్తున్నది.

శ్రీ జూపల్లి కృష్ణారావు (పరిశ్రమల శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా చేయాలనే క్రమంలోనే పారిశ్రామికీకరణ పెద్దఎత్తున జరగాలనే ఉద్దేశంతో ఉన్నారు. పారిశ్రామికదారులు కూడా ముఖ్యంగా చూసేది రాష్ట్రంలోని పారిశ్రామిక విధానంతోబాటు అవసరమైన

భూమి, నీటిసరఫరా, విద్యుత్‌సరఫరా అందుబాటులో ఉందా, లేదా అని చూస్తారు. పరిశ్రమలు పెట్టాలంటే అనుమతులకోసం వివిధ కార్యాలయాల చుట్టూ గతంలో తిరగాల్సి వచ్చేది. అట్లాగే ట్రాన్స్‌పరెన్సీ లేని కారణంగా మీ రాష్ట్రం వద్దు అని పారిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి.

12.45 ప.ం. అటువంటి వాటికి అవకాశం ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్రం భారతదేశములోనే అత్యుత్తమమైన, పారదర్శకమైన పారిశ్రామిక విధానాన్ని తీసుకరావల్సిన అవసరం ఉంది. గతంలో పరిశ్రమలకు భూ కేటాయింపులు జరగాలంటే పైరవీలు, అనేక ఆఫీసుల దగ్గరికి, అధికారులు దగ్గరికి తిరగవలసిన అవసరం లేకుండా, ఎక్కడికి వెళ్లకుండా ఇంట్లోని కూర్చుని అంతర్జాలం సదుపాయంతో ''కామన్ అప్లికేషన్ ఫామ్ '' ను నింపి లోడ్ చేసినట్లయితే యావత్ రాష్ట్రంలోని 10 జిల్లాల్లో ఎక్కడెక్కడ ఎంతెంత స్థలం ఉన్నదనే విషయం, ఏ, ఏ సర్వే నెంబర్లల్లో ఎంత విస్తీర్ణం గల భూమి ఉన్నదనే సమాచారం మరియు మీరు కోరుకున్న చోటునే పరిశ్రమలను స్థాపించుకునే అవకాశం ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా మీరు ఎస్టిమేషన్స్ కొరకు, గ్రామ పంచాయతి, మున్సిపల్స్ పరిమిషన్ కోసం, పోలీసులు చుట్టూ, ఇతర పరిమిషన్స్ కోసం తిరగవలసిన అవసరం లేకుండా కేవలం 15 రోజుల్లో మెగా ప్రాజెక్టులన్నింటికి within 15 days the State is according permission. అది కూడా నేరుగా, పారదర్శకంగా, అవినీతికి అవకాశం లేకుండా, హ్యాజిల్ ఫ్రీగా చేసే విధంగా చేయడానికి తగు కార్యక్రమం కూడా చేయడం జరిగింది. దానిలో భాగంగానే ఈ రోజు బడ్జెట్‌లో కూడా infrastructure సంబంధించి కూడా వరల్డ్‌క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేసే పద్ధతిలో పని చేస్తున్నాము. రోడ్‌షోస్ ను ఏర్పాటుచేసే కార్యక్రమం, కాన్ఫిడెన్స్‌ను డెవలప్ చేసే కార్యక్రమాన్ని కూడా చేస్తున్నాము. ఇప్పటికే చాలా సంస్థలు ముఖ్యమంత్రి గారితో సంప్రదించడం జరిగింది. ఈ విషయంలో ఐటి మినిస్టర్ గారు దుబాయ్‌కు వెళ్లిరావడం జరిగింది. నేను కూడా గుజరాత్, అహ్మదాబాద్ కు వెళ్లి రావడం జరిగింది. గతంలో లేనటువంటి ఈ మంచి విధానాన్ని అమలు చేసినట్లయితే ప్రపంచ స్థాయి పరిశ్రమలు కూడా తెలంగాణలో ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తాయని వివిధ కాన్ఫరెన్స్‌ల్లో పాల్గొన్నటువంటి అనేక మంది పారిశ్రామికవేత్తలే చెప్పడం జరిగింది. Everybody is applauding.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్లుగా ఆ విధానం ఆచరణలో, అమలులో పారదర్శకతను తీసుకువచ్చినట్లయితే బాగుంటుందని కోరుకుంటున్నాం. పారిశ్రామిక వేత్తలకు ఈ విషయంలో విశ్వాసం పెంచాలని కోరుకుంటున్నాము. ఈ విషయంలో రాజకీయ కోణం కూడా మిళితమై ఉన్నందున, మన అవసరాల దృష్ట్యా, ఓట్ల కోసం మనం ఒక్కొక్కసారి మాట్లాడే మాటలు మనకు ఇబ్బందులు కలిగిస్తాయి మరియు మనకు ఆటంకాలు కూడా ఎదురవుతుంటాయి. సంక్షేమం విషయంలో ఈ రాష్ట్రంలోని జనాభలో 85 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, అణగారిన వర్గాల వారున్నారు. ముఖ్యమంత్రి గారు గతంలోనే తెలంగాణ రాష్ట్రం బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన రాష్ట్రంగా చెప్పడం జరిగింది. ఇది మాటల్లోనే బాగుంది కానీ చేతల్లో ఎక్కడ కూడా స్పష్టత లేదు. చివరికి ఏదో కేటాయించిన కొద్ది మొత్తాన్ని కూడా ఖర్చు పెట్టలేదని గౌరవ పెద్దలు జానారెడ్డి గారు చెప్పడం జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు 3 ఎకరాల భూమి అనే ఈ స్లోగన్ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఉన్నటువంటి భూమి లేని దళిత పేదలందరు కూడా ఈ పార్టీ అధికారంలోకి వస్తే, ఈ రాష్ట్రం వస్తే మాకు మూడు ఎకరాల సాగు భూమి వస్తుందని , మనకు వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని, మేము కూడా గర్వంగా బ్రతకగల్గుతామని ఆశించి, మిగతా వారికి ధీటుగా మనకు కూడా భూమి ఉందని చెప్పుకోవచ్చనే విశ్వాసాన్ని వాళ్లకు కల్పిస్తే వాళ్లు మీకు ఓట్లు వేసి మిమ్ముల్ని గెలిపించారు. రాష్ట్రంలో దాదాపు 20-25 లక్షల మంది ఈ భూ కేటాయింపులకు అర్హులుగా ఉన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 3.5 కోట్ల జనాభలో 90 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ జనాభ ఉన్నారు. రాష్ట్ర జనాభలో 16 శాతం ఎస్సీ, 10 శాతం ఎస్టీ జనాభ ఉన్నారు. ఈ రోజు ఒక ఎకరమో, రెండెకరాల భూమికి అర్హులైన వారు దాదాపుగా 20 లక్షల మంది ఉన్నారు. సరాసరిగా రెండెకరాల చొప్పున 20 లక్షల మందికి తీసుకున్నట్లయితే 40 లక్షల ఎకరాల భూమి అవసరమవుతుంది. ఎకరాకు కనీసం రూ.4 లక్షల చొప్పున అంచనా వేసినప్పటికి లక్ష అరవై వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయి. ఈ 5 సంవత్సరాల్లో ఎన్ని కోట్ల మేర ఖర్చుపెడితే ఈ విషయం సాధ్యమవుతుందో చూడాలని చెబుతున్నాను. ఇప్పటి వరకు 1,125 ఎకరాల భూమిని 525 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు పంపిణీ చేశామని ఆర్థిక మంత్రి గారు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ రోజు 20 లక్షల కుటుంబాల వారు కళ్లల్లో ఒత్తులేసుకొని ఎప్పుడెప్పుడు భూమి వస్తుందని ఎదురుచూస్తున్నారు. ఆ విధంగా ఎదురు చూస్తున్న వారందరికి ఇది నిరాశను కలిగించింది. ఇది దళిత సమాజాన్ని మొత్తం కూడా నీరుకార్చింది. ముఖ్యమంత్రి గారు ఈ 5 సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ కోసం 50వేల కోట్లు రూపాయలు పెడుతామని చెప్పారు. కానీ ఎక్కడ పెట్టారు. జనాభ ప్రాతిపదికన నిధులను మంత్రిత్వశాఖలన్ని విధిగా ఖర్చు పెట్టాలని రాజ్యాంగం

సూచిస్తుంటే, రాజకీయ పార్టీలు, దళిత సంఘాలన్ని కలిసి పోరాడి దానికి చట్టబద్ధత తీసుకువస్తే ఆ చట్టాన్ని సైతం ఉల్లంఘించే పరిస్థితి ఈ ప్రభుత్వానికి వస్తే ఆ దళిత ప్రజలు ఏవిధంగా విశ్వాసం పొందుతారనే విషయాన్ని మీరు ఒకసారి ఆలోచన చేయండి. మీరు మొన్న గత బడ్జెట్‌లో ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.7,579 కోట్లు పెట్టారు. ఒక నెల కింద చూసినట్లయితే రూ.2,222కోట్లు బడ్జెట్ కేటాయించారు. చివరికి దానిలో ఖర్చు చేసింది 1,179 కోట్లు not even 15 percent. కనీసం పెట్టినటువంటి డబ్బును కూడా ఖర్చు పెట్టనట్లయితే మీరు ప్రజలకు ఏవిధంగా విశ్వాసం కల్పిస్తారు. దీనిపై మీరు ఒకసారి ఆలోచన చేయండి. ఎస్టీ సబ్‌ప్లాన్ కింద కూడా రూ.4,404 కోట్లు బడ్జెట్‌లో చూపించారు. విడుదల చేసింది రూ.1,276 కోట్లు మాత్రమే. ఖర్చు చేసింది మాత్రం కేవలం రూ.499 కోట్లు. మీరు కేవలం 11 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. రాజ్యాంగ హోదా ఉన్నటువంటి ఈ చట్టానికే భద్రత లేదంటే మీరు ఈ విషయాన్ని ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరమున్నది. ప్రతి సంవత్సరం 10వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద కొన్ని శాఖల్లో రూపాయి కూడా ఖర్చుపెట్టనటువంటి కొన్ని శాఖలున్నాయి. కావున, వీటి గురించి కూడా ఒకసారి ఆలోచించాలని మిమ్ముల్ని కోరుతున్నాను. లేనిచో ఏ దళితులైతే ఓట్లు వేసి మిమ్ముల్ని గెలిపించారో ఆ దళితులందరు కూడా ప్రభుత్వంపై విశ్వాసం కోల్పేయే అవకాశం ఉంది. మంత్రిత్వశాఖలన్నింటిని కూడా ఒక నోడల్ ఏజెన్సీ కిందకు తీసుకువచ్చి ఆ శాఖలకు ఉన్నటువంటి నిధులన్నింటిని కూడా నోడల్ ఏజెన్సీ ద్వారా ఖర్చు చేసే నిమిత్తం ఆర్థిక కార్యదర్శిని నియమించి, వారికి అన్ని అధికారాలను, హక్కులను కల్పిస్తూ అవినీతికి పాల్పడిన వాళ్లను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆ విధంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఖర్చు చేసే విధానానికి ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను. అదే విధంగా 52 శాతం జనాభ ఉన్నటువంటి బీసీలు కూడా మాకు జనాభ ప్రాతిపదికన కాకపోయిన మొత్తంగా రూ.20వేల కోట్ల రూపాయలను కేటాయించాలని కోరగా ప్రభుత్వం కేవలం రూ.2వేల కోట్లను కేటాయించడం జరిగింది. ఈ రెండు వేల కోట్లతో బీసీల ను ఏవిధంగా అభివృద్ధి చేయగలమని మనవి చేస్తున్నాను. చేతి వృత్తుల మీద ఆధారపడినటువంటి గీత, మత్స్య, కుమ్మరి, వడ్రంగి, చేనేత మొదలైన వారందిరిని కూడా నిరాశపరించింది. గత బడ్జెట్‌లో11 సహకార సంఘాలకు 124 కోట్ల రూపాయలు కేటాయించినప్పటికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. ఈ చర్య ద్వారా ప్రభుత్వానికి బీసీలపై ఉన్నటువంటి శ్రద్ధ ఏమిటనేది మనకు అర్థమవుతుందని తెలియజేస్తున్నాను. ఈ విధంగా కొద్ది మొత్తాలనే కేటాయించి, ఆ కేటాయించిన వాటిని కూడా ఖర్చు పెట్టకపోతే మీరు ఏవిధంగా ఈ ప్రజల విశ్వాసాన్ని పొందుతారు. దయచేసి ఈ విషయాన్ని కూడా తీవ్రంగా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(బెల్)

మైనారిటి కార్పోరేషన్‌కు కూడా గత బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. కానీ, నాకు తెలిసినంత వరకు రూ.450 కోట్లు అంటే కనీసం 50 శాతం డబ్బులను కూడా మైనారిటి కార్పోరేషన్ ద్వార ఖర్చు చేయలేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటి కార్పోరేషన్‌లకు మార్జిన్ మనీ లేకపోయినట్లయితే బ్యాంకులు లోన్సు ఇవ్వడం లేదు. కావున, ఈ విషయాన్ని కూడా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధంగా ప్రజలు చాలా నిరాశ చెంది ఉన్నారు. చాలా ప్రాముఖ్యత గల మరొక ఎండోమెంట్ విభాగం. అదే విధంగా ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్స్ కూడా చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం. రాష్ట్రం విడిపోయిన తరువాత దురదృష్టవశాత్తుగా రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే టెంపుల్స్ మనకు లేకపోవడం చాలా భాదకరం. 50వేల రూపాయలకు పైగా రాబడి కలిగినటువంటి దేవాలయాల ద్వారా 17 శాతం డబ్బులను 'కామన్ గుడ్ ఫండ్' కింద ప్రభుత్వం వసూలు చేస్తుంది. ఎండోమెంట్ డిపార్టుమెంటులో హిందువులకు సంబంధించిన దేవాలయలకు వచ్చేసరికి దేవాలయాల అభివృద్ధి కొరకు, అర్చకుల కొరకు, దేవాలయాల్లో పనిచేసే సిబ్బంది కొరకు ఎలాంటి ప్రత్యేక నిధులను కేటాయించకపోవడమనేది చాలా ఆశ్చర్యానికి గురి చేస్తుంది. తెలంగాణలోని ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌లో అధికారులు మొదలుకొని సిబ్బంది వరకు జీతభత్యాలు మొదలైనవన్ని కూడా భక్తులిచ్చే కానుకల ద్వారానే చెల్లించడం జరుగుతుంది. ఈ విధంగా భక్తులు తమ విశ్వాసం కొద్ది చెల్లించే డబ్బులతో ప్రభుత్వం పెత్తనం చెలాయిస్తూ, పైగా నియంత్రణ కూడా చేయడం జరుగుతుంది. ఇంతకు ముందు చెప్పినటువంటి 17 శాతంలో 5 కామన్ గుడ్ ఫండ్ కింద వస్తే, మిగతా 12 శాతం సాలరీస్, ఇ అండ్ ఎఫ్. ఈ రోజు తెలంగాణలో ఆదాయాలను సమకూర్చే టెంపుల్స్ తక్కువగా ఉన్నందున కామన్ గుడ్ ఫండ్ కింద డబ్బులు లేవు. ఈ డబ్బులను మీరు బడ్జెట్‌లో ఏవిధంగా compensate చేస్తారు. 18వేల దేవాలయాల్లో 6 నుంచి 7వేల టెంపుల్స్‌కు ధూపాదీప నైవేద్యాల కొరకు రూ.4వేలు, అర్చకుల కు రూ.2500 రూపాయలు ఇస్తామని చెప్పారు. వీటన్నింటికి కూడా కావాల్సిన డబ్బులను లెక్కవేసినట్లయితె ప్రభుత్వం ఏ విధంగా దేవాలయాలను

కాపాడుతుందో చెప్పాలని కోరుతున్నాను. యాదగిరిగుట్టకు ''యదాద్రి'' పేరుతో రూ.100 కోట్లు కేటాయించడం చాలా సంతోషకరం. ఆ ''యాదాద్రి'' కొరకు ఇప్పటివరకు ఎంతమేరకు ఖర్చు చేశారనేది కూడా తెలుసు. భద్రాచలంలో ఉన్నటువంటి రామాలయం గురించి ఎక్కడా ప్రస్థావన కానీ, బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు కూడా చేయలేదు. ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్స్‌ను అడిగితే మా దగ్గర కూడా ఈ దేవాలయాలకు ఎటువంటి నిధులు లేవని చెబుతున్నారు. అదేవిధంగా వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి, భాసరలోని సరస్వతిమాత టెంపుల్‌కు కూడా యాదగిరి గుట్టకు కేటాయింపులు చేసిన విధంగానే స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటిని ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా లేనట్లయితే ఈ దేవాలయాల్లో భక్తులిచ్చే కానుకలన్ని కూడా జీతభత్యాలకే సరిపోతున్నందున మీరిచ్చిన వాగ్ధానాలను ఏవిధంగా నిలబెట్టుకుంటారనే విషయాన్ని తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నాను. అర్చకులందరు కూడా ట్రెజరీ ద్వారానే తమకు జీతాలను అందించాలని డిమాండ్ చేస్తున్నారు. మిగతా ప్రభుత్వోద్యుగుల వలనే ఉదయం నుంచి సాయింత్రం వరకు వాళ్లు కూడా పనిచేస్తున్నారు. ఆవిధంగా సేవ చేసే వారికి ట్రెజరిద్వారా జీతాలందించక పోయినట్లయితే చాలా ఇబ్బందవుతుందని మనవి చేస్తున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: లక్ష్మణ్ గారు 2 నిమిషాల్లో పూర్తి చేయండి. మీరిప్పటికే చాలా సమయం తీసుకున్నారు. ఇంకా ఇతర గౌరవసభ్యులు మాట్లాడాల్సిన అవసరం ఉంది.

డా.కె.లక్ష్మణ్: ఈ రోజు చిల్డ్రన్ ఆర్గనైజేషన్స్ వారు స్పీకర్ గారిని కలుసుకొని ప్రభుత్వాలు కనీసం కూడా చిల్డ్రన్స్‌ను పట్టించుకోవడం లేదని కొత్తగా ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రంలోనైనా మమ్ముల్ని గుర్తించాలని, మా హక్కులను కాపాడాలని, విద్యా, వైద్యానికి సంబంధించిన నిధులను కేటాయించాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. బడికివెళ్లాల్సిన 14 సంవత్సరాల లోపు గల 50వేల మంది చిన్నారులు బాల కార్మికులుగా హోటల్స్‌లో, వివిధ కర్మాగారాల్లో పనిచేస్తున్నారు. అదే విధంగా బాలలందరికి కూడా సరైన పౌష్టికాహారం కూడా అందడం లేదు. నేటి బాలలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో తెలంగాణ రాష్ట్రం బాలలకు సరైన బడ్జెట్‌ను కేటాయించాలని కోరుతున్నాను. విశ్వనగరంగా చేస్తామని చెబుతున్న హైదరాబాదులో ఒకవైపు మోకాళ్లలోతు నీళ్లు, రోడ్లపై మురుగు నీరు పొంగిపొర్లడం, మరోవైపు దుర్వాసనలను, మురికివాడలను చూస్తున్నాము. ఈ విషయాన్ని ప్రభుత్వం మరొకసారి ఆలోచించాలని కోరుతున్నాను.

హుస్సేన్‌సాగర్‌ను ప్రక్షాళన చేస్తామని గతంలో చెప్పడం జరిగింది. మేము సాగర్ ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదు. కానీ, హుస్సేన్‌సాగర్ ప్రక్షాళనకు ఒక మెథడాలజీ, పద్ధతి ఉంటుంది. అహమ్మదాబాద్‌లో ఈ విధంగానే పూర్తిగా కలుషితమైనటువంటి లేక్‌ను నరేంద్ర మోడి గారు, అహమ్మదాబాద్ ప్రభుత్వం ఎవరికి కూడా ఇబ్బందులు రాకుండా ఏవిధంగా స్వీట్‌వాటర్ లాగా ప్రక్షాళన చేశారో ఆదే విధంగా ఈ హుస్సేన్ సాగర్ ను కూడా ప్రక్షాళన చేయాలి. ప్రక్షాళన పేరుతో కూకట్‌పల్లి నాలా నుంచి హుస్సేన్ సాగర్‌లోకి వచ్చే ఎఫ్లూయెంట్స్‌ను ప్రజల మీదకు తోలే ప్రమాదం ఉన్నందున నాళాల వెంబడి ఉండే బస్తీల ప్రజలందరిపై ఇది దుష్ప్రభావాలు చూపే పరిస్థితి ఉంది. వాళ్లందరు కూడా తమ ప్రాణాలను పణంగా ఉంచాల్సిన పరిస్థితి వస్తుంది. కావున, దయచేసి ఈ విషయంపై పునరాలోచన చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా నీళ్లంటిని తీసేయకుండా ప్రక్షాళన చేయడానికి అనేక పద్ధతులున్నాయి. మనకు సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లున్నాయి. నాళాల నుంచి వచ్చే నీటిని అక్కడే ట్రీట్‌మెంట్ చేయవచ్చు. హుస్సేన్ సాగర్‌లో నీళ్లంటిని తీయకుండా ఆ వాటర్‌ను రివర్స్ ఆస్మాసిస్ కింద కూడా మంచిగా మార్చే అవకాశమున్నది. కావున, ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరుకుంటున్నాను.

(భెల్)

ఇందిరా పార్కును చెరువుగా మార్చడమేంటీ, హైదరాబాద్ సెంటర్‌లో ఉన్న లంగ్ స్పేస్ పార్క్ అదొక్కటే. దానిని వినాయకసాగర్‌గా మారుస్తామంటే ప్రజలెవ్వరు కూడా ఒప్పుకునే పరిస్థితిలో లేరు. ఇలాంటి ఆలోచనలను దయ చేసి మానుకోవాలి. హైదరాబాదును కాపాడుకోవాల్సిన బాధ్యత మా మీద ఉంది. వాటర్ వర్క్స్, మున్సిపల్ కార్పోరేషన్ విషయంలో హైదరాబాదుకు నామమాత్రంగా బడ్జెట్‌ను కేటాయించారు. మెట్రో రైలు ప్రాజెక్టు, MMTS రెండో ఫేజు విషయంలో కూడా బడ్జెట్ ఆశించిన మేరకు లేదు.

1.00 మ. టిఆర్ఎస్ పార్టీ వచ్చిన తరువాత ప్రియారటైజ్ చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత 141 కార్యక్రమాలు చేస్తామని అన్నారు. దానికి తగ్గట్టుగా 141 కార్యక్రమాలకు ప్రియారటైజ్ ఇచ్చి బడ్జెట్ కేటాయించడం జరిగిందా? మొదటి సారి బడ్జెట్‌లో ఎంత పెట్టారు? రెండవ సారి బడ్జెట్‌లో ఎంత పెట్టారు? ప్రియారిటీస్‌ను మరిచి పోకుండా మీ ప్రణాళికలో ఉన్న వాటిని బయటకు తీసి ఆలోచన చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం చెప్పే దానికి చేసే దానికి పొంతన లేకుండా పోతుంది. ప్రియారిటీస్ బయట పెట్టి కేటాయించకపోతే నమ్మకం సడలుతుంది.

గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కు మన ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. 43 శాతం ఫిట్‌మెంట్ అన్నారు. రెవిన్యూ సిబ్బందికి, అన్ని విభాగాలలో పని చేసే ఉద్యోగస్తులదరికి ఏరియర్స్ ఇస్తామని, ఇప్పుడు జూన్ నుండి బాండ్స్ ఇస్తామంటున్నారు. ఏరియర్స్ అన్నీ క్యాష్ రూపంలో ఇచ్చి వారిని ఆదుకోవాలి. వారికి ఇచ్చిన ఆరోగ్యకార్డులు చెల్లుబాటు కావడం లేదు. మనం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి విశ్వసనీయత పెంచుకోవాలి. ముందు నగదు ఇస్తామని తరువాత బాండ్సు రూపంలో ఇస్తామంటే ప్రజల్లో విశ్వాసం పోయే ప్రమాదం ఉంది. దాని గురించి ఆలోచన చేయాలి. మా పక్క సోదరులను బయటకు పంపించారు. బడ్జెట్‌లో వారు కూడా ఉంటే బాగుండేది. వారి స్కూలులో చదివిన వారు అధికార పక్షంలో ఉన్నారని , కాంగ్రెస్‌లో చదివిన వారు అధికార పక్షంలో ఉన్నారని చెబుతున్నారు. మేము చదివిన సిలబసులో మాత్రం మేమందరం పదవులు ఉన్నా, లేకున్నా, గెలిచినా, ఓడినా ప్రజల కోసం పని చేసే సిద్ధాంతం మాది. కాబట్టి వ్యక్తి నిర్మాణం ద్వారా, వ్యక్తి వికాసం ద్వారా మేము చదివిన స్కూలులో ఈ స్థాయికి ఎదిగాము. దయచేసి విలువలు కాపాడండి. రాజకీయ విలువలు పెంపొందించండి. పార్టీ ఫిరాయింపులు, ఇతరత్రా చేయడం వల్ల కొత్త రాష్ట్రంలో విలువలు, స్వేచ్ఛ, స్వతంత్రం, ప్రజాస్వామ్యం అన్నీ ఏ విధంగా మారుతున్నాయో కూడా ప్రజలు చూస్తున్నారు. ఏకపక్షనిర్ణయాలతో పోవడం సమంజసం కాదు, భావ్యం కాదు. ప్రభుత్వం అన్ని పార్టీలను విశ్వాసంలోకి తీసుకొని డిబేట్ చేసి నిర్ణయం తీసుకోండి. నిర్ణయాలు తీసుకున్న తరువాత చర్చిస్తామంటే తిరోగమన చర్య అవుతుంది. సహజంగా ముఖ్యమంత్రి, మంత్రులు , ఎమ్ఎల్ఏలైనా వారి చుట్టూ ఉండే వారు అందరూ ఇంద్రుడు, చంద్రుడు అని పొగిడి ప్రజల ఆలోచనలు తెలుసుకోకుండా, ప్రజల విధానాలు తెలుసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటే తప్పుదారి పట్టే అవకాశం ఉంది. ప్రజల నాడి తెలుసుకొని, వారి అభిప్రాయాలు తెలుసుకొని, వారి ఆలోచనలకనుగుణంగా ముందుకు పోతే బాగుంటుంది. అప్పుడే అది బంగారు తెలంగాణ అవుతుంది. మన ఆర్థిక మంత్రిగారు బంగారు తెలంగాణా రాకుండా అప్పుల్లోకినెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అప్పుల తెలంగాణగా కాకుండా బంగారు తెలంగాణ విషయంలో అందరి సహకారం తీసుకోండి. చెప్పిన మాటకు అనుగుణంగా నిలబడండి. ఆ రకంగా అభివృద్ధి, సంక్షేమం రెండూ సమపాళ్లలో ఉండాలి. అభివృద్ధి కుంటుపడేలా చేయడం భావ్యం కాదు. రెండు పడకల ఇళ్ల విషయంలో విద్యా రంగంలో, వైద్య రంగం విషయంలో అన్ని రంగాలలో స్పష్టత తీసుకు వచ్చి ఆ దిశలో అడుగులు వేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటల రాజేందర్‌: తెలంగాణ ప్రభుత్వం ఎంత లిబరల్‌గా ఏ సమస్యను అయినా సభలో చర్చించాలని అనుకుంటున్న విషయం వారు మాట్లాడిన గంటన్నర ప్రసంగమే నిదర్శనం. అధ్యక్షా, ఇంతకంటే నిదర్శనం వేరే అక్కర లేదు. మాకెప్పుడూ ఇలా మాట్లాడడానికి సమయం దొరక్కపోయేది. పదే పదే మంత్రిగారు అలకేషన్స్ తక్కువ చేశారని చెప్పారు. సంతోషం . అప్పు చేయవద్దని కూడా చెప్పారు. పన్నులు వేయవద్దు, అప్పులు తేవద్దు, అలకేషన్ తేవాలని అన్నారు. దానికి మంత్రదండం ఏదైనా ఉంటే చెబితే బాగుంటుంది. గౌరవ సభ్యులకు పన్నులు వేయవద్దు, అప్పులు తేవద్దు, నిధులు కేటాయించాలి, కేంద్రను అడగవద్దు, పోయినసారి మీ ప్రభుత్వం ఎలా కేటాయింపులు చేసిందో చెబుతాను. విమర్శగా చెప్పడం లేదు. రూ.13.22వేల కోట్లు నాన్ ప్లాన్ బడ్జెట్. పోయిన సంవత్సరం కేంద్ర ప్రభుత్వంలో ప్లాన్ బడ్జెట్ క్రింద రూ.5.72 లక్షల కోట్లు పెడితే ఏనాడు తగ్గించిన పరిస్థితి లేదు. ఈ సారి రూ.4.65 లక్షల కోట్లు మాత్రమే ప్లాన్ బడ్జెట్ . కేంద్రం గణనీయంగా ఇంత తగ్గించినా తరువాత రాష్ట్రసర్కారు సంక్షేమాన్ని విస్మరించకూడదని, మేము చేసిన శ్రమకు, అప్రిషియేట్ చేయవలసింది పోయి, పదే పదే విమర్శించడం సమంజసం కాదు. దేశ చరిత్రలోనే ఎంప్లాయిస్‌కు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన చరిత్ర ఉందా లక్ష్మణ్‌గారు? ఇంప్లిమెంటేషన్‌లో వాళ్లకు క్యాష్ బెనిఫిట్ కూడా రెట్రాస్పెక్టివ్ ఇచ్చిన పరిస్థితి ఉందా? ఎప్పుడైనా ప్రాస్పెక్టివ్‌గా ఇచ్చారు తప్ప రెట్రాస్పెక్టివ్‌గా ఇవ్వలేదు. జూన్ 2వ తేది నుండి ఫిబ్రవరి వరకు బాండ్సు రూపంలో ఇస్తామంటే అది కూడా నొప్పి అవుతుందంటే ఎలా? రూ.6500కోట్లు పై బడి, ప్రతి సంవత్సరం ఉద్యోగుల జీతాలు పెరిగిన తరువాత రెట్రాస్పెక్టివ్‌గా ఇస్తామన్న తరువాత కూడా తప్పు పడితే ఏమి న్యాయం? ఏమి ధర్మం? మీ ఆర్గ్యుమెంట్‌లో ఏమి నిజయితీ ఉంది? తెలంగాణరాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికే కేంద్రం నుండి ఇన్ని కోతలు వచ్చినా విశ్వాసం పెంచే ప్రయత్నం చేస్తున్నాము. ఉన్నంతలో మంచి చేసే ప్రయత్నం చేస్తుంటే, మీరు హుందాగా ప్రోత్సహించే ప్రయత్నం చేయాలి.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: లక్ష్మణ్‌గారు వారి యొక్క వివరణ ఇవ్వడంలో అగ్రికల్చర్ గురించి మాట్లాడేటప్పుడు బడ్జెట్ కేటాయింపుల గురించి మాట్లాడారు. మా ఆర్థికమంత్రిగారు చెప్పిన విధంగా అన్ని శాఖల బడ్జెట్ కుదింపు చేసినట్టుగానే మా అగ్రికల్చర్ బడ్జెట్ కూడా పోయిన సంవత్సరం అన్ని పద్దుల క్రింద సెంట్రల్

అసిస్టెంట్ ప్రోగ్రామ్ క్రింద 2014-15లో రూ.765 కోట్లు ఇస్తామని ఈ సంవత్సరం రూ.456 కోట్లు మాత్రమే ఇచ్చారు. లక్ష్మణ్‌గారు వినాలి. అంటే దాదాపు రూ.310 కోట్లు తగ్గించారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తన నిధుల ద్వారా ఎక్కడ కూడా తగ్గించకుండా వారు సీడ్ బౌల్ స్టేట్‌గా పేరు పొందాలని లక్ష్యంతో ఉన్నారు. ఈ సంవత్సరం సీడ్‌బౌల్ క్రింద రూ.50 కోట్లు కేటాయించాం తప్పనిసరిగా సీడ్ స్ట్రెంగ్తెనింగ్ చేస్తాం . రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖకు ఈ సంవత్సరం రూ.1.15 లక్ష కోట్లలో రూ.8500 కోట్లు వ్యవసాయ శాఖకు కేటాయించిన సంగతి సభకు తెలియ చేస్తున్నాను.

డా. కె. లక్ష్మణ్ః ఆర్థిక మంత్రిగారు అప్పులు తేవద్దు, పన్నులు వేయవద్దు, అన్నానని అన్నారు. అన్నిటికీ పరిమితులున్నాయి. పరిమితులకు లోబడి పన్నులు వేయండి, అప్పులు తెండి అభ్యంతరం లేదు. వనరులు సమకూర్చుకోండి. వనరులు కూడా ఆరోగ్యమైన పద్ధతిలో సమకూర్చుకోండి. బడ్జెట్‌లో మద్యం మీద రూ.12 వేల కోట్లు, గతసారి రూ.9వేల కోట్లు, ఈసారి రూ.12వేల కోట్లు అంటే తెలంగాణ ప్రజలను బాగా త్రాగించి, మత్తులో తూలించి ఆదాయం పెంచడమా పద్ధతి. రూ.3వేల కోట్లు పెంచారంటే ఏమి చేయబోతున్నారు? ఊరూరా బారు, బీరు, బెల్టు షాపులు పెట్టబోతున్నారు. ప్రజలకు సాగునీరు, త్రాగునీరు కావాలంటుంటే మీరు బారు, బీరు, సారా ఇస్తాం తన్నుకు చావండంటే ఎలా?

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః క్లారిఫై చేస్తామన్నారు, క్లారిఫై చేశారు. తరువాత క్లారిఫికేషన్సులో అడగండి. గంటన్నరసేపు మాట్లాడారు.

శ్రీ వి. ప్రశాంత్ రెడ్డి(బాలకొండ)ః తెలంగాణ రాష్ట్రం తొలి రాష్ట్రం పూర్తి స్థాయిలో బడ్జెట్‌పై చర్చించే అవకాశం నాకు వచ్చినందుకు .......

(అంతరాయం)

డా. కె. లక్ష్మణ్ః ఆరోగ్యకరమైన బడ్జెట్ ప్రవేశపెట్టామని అంటున్నారు. గతంలో ఎన్‌రాన్ మాదిరిగా మనం ప్రొజెక్టెడ్ ఫిగర్స్ వేసి తప్పుదోవ పట్టించి, చివరకు ఎన్‌రాన్ సంస్థ, షేర్ హోల్డర్స్ కుప్పకూలారు కంపెనీ కూలిపోయింది . మొత్తం కంపెనీ మూతపడే పరిస్థితి వచ్చింది. హోల్ ప్రొజెక్షన్ ఇచ్చి, గాలిలో తేలించిన పరిస్థితి మన ప్రభుత్వానికి, మన ప్రజలకు రాకుండా చూడాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా ఇస్తామన్నారు. ఉద్యోగులు బాండ్సు కోరుకోలేదు. 43 శాతమన్నారు అంతకంటే మించి ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం డీజిల్ ధరలు తగ్గిస్తే, వ్యాట్ వేసి పన్నులు పెంచకుండా హెల్తీ బడ్జెట్ పెట్టండి. ఆ విధంగా పనిచేసే ప్రయత్నం చేయండి. ఎన్‌రాన్‌లాంటి ఉదాహరణ తీసుకుంటే తెలంగాణ ...............

శ్రీ ఈటల రాజేందర్ః ఇంకా పది నిమిషాలు మాట్లాడినా బాధ లేదు, సూచన చేయమని చెప్పండి. ఏది ఆరోగ్యకరమైన ఆదాయం, ఏది వినాశకరమైన ఆదాయం చెప్పండి. అది చెప్పడం లేదు. ఇందులో ఇలా పెంచండి, అందులో అలా పెంచండి అని చెప్పడం లేదు.

1.15  మ. శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి: మేడమ్ స్పీకర్, తెలంగాణ రాష్ట్ర తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌పై చర్చించే అవకాశాన్ని నాకిచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రణాళికావ్యయం క్రింద రూ. 52,383 కోట్లు, ప్రణాళికేతర వ్యయం క్రింద రూ. 63,306 కోట్లు, మిగులు బడ్జెట్‌గా రూ. 531 కోట్లు, మొత్తం కలిపి రూ. 1,15,689 కోట్లుగా ఈ బడ్జెట్‌ను ప్రతిపాదించిన ఆర్థికశాఖామంత్రి గారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. మన రాష్ట్రం మనకైతే, మనరాష్ట్రం కోసం ఉద్యమించిన నాయకుడు ముఖ్యమంత్రి అయితే, ఆ ఉద్యమకారులే పాలకులైతే, ఎలా ఉంటుందని ప్రజలు అనుకుంటున్నారో అదేవిధంగా ఈ బడ్జెట్ ఉన్నదని నేను భావిస్తున్నాను. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, తెలంగాణలోని రైతులు, బడుగు, బలహీనవర్గాల ప్రజల అభివృద్ధినే ధ్యేయంగా పెట్టుకుని శ్రీ కేసీఆర్ గారి నాయకత్వంలో రూపొందించబడిన బడ్జెట్‌గా నేను భావిస్తున్నాను.

"తెలంగాణ ఆదాయం గత కొన్ని సంవత్సరాలుగా ఆంధ్ర ప్రాంతానికి తరలింపబడుతున్నదని, ఈప్రాంతంలో అభివృద్ధి కుంటుపడుతున్నదని, తెలంగాణ ప్రాంతం దోపిడీకి గురవుతున్నదని, మనపోరాటం వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్‌ను కలిగిఉంటుందని, ఆంధ్ర రాష్ట్రం లోటు బడ్జెట్‌తో ఉంటుందని" గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మాతో చాలాసార్లు చెప్పేవారు. ఆ విషయం మాకు అర్థం కాకపోయేది. ఈనాడు 14వ ఆర్థికసంఘం ఇచ్చిన నివేదికలో, ఈదేశంలో రెండు రాష్ట్రాలు మిగులు బడ్జెట్‌తో ఉన్నాయని, వాటిలో మొదటిది గుజరాత్ రాష్ట్రం, రెండవది, తెలంగాణ రాష్ట్రంగా పేర్కొన్నారు. అంతేగాక, తెలంగాణ రాష్ట్రంలోని తలసరి ఆదాయం రూ. 16,274 ఉంటే, రెవెన్యూ వ్యయం రూ. 16,042 మాత్రమే ఉంది. అదే పొరుగు రాష్ట్రమైన ఆంధ్ర రాష్ట్రంలో తలసరి ఆదాయం కేవలం రూ. 11,872 మాత్రమే ఉంటే, రెవెన్యూ వ్యయం రూ.18,281 ఉంది. దీనిని బట్టి ఆనాడు "తెలంగాణ ప్రాంతం దోపిడీకి గురవుతున్నదని" గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలు వాస్తవమని ఈనాడు రుజువైంది.

అధ్యక్షా, సంక్షేమం, అభివృద్ధి ఈ రెండింటినీ సమపాళ్లలో, సమాంతరంగా చేపట్టాలనే ఈ ప్రభుత్వ సంకల్పాన్ని నేను అభినందిస్తున్నాను. బడ్జెట్ వివరాల్లోకివెళ్తే, సంక్షేమరంగంలో, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందుతున్న సంక్షేమ కార్యక్రమం "ఆసరా పింఛన్లు". ఉద్యమ ప్రస్థానంలో ఎన్నోసార్లు దీనిగురించి గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచించేవారు. గత ప్రభుత్వాలు వృద్ధులు, వితంతువులకు రూ.200, వికలాంగులకు రూ.500 పెన్షన్‌ను మాత్రమే చెల్లించాయి. ఆ డబ్బులు వారికి నెల మొత్తంలో టీ త్రాగడానికి కూడా సరిపోయేవి కావు. ఆ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ముసలివారు, వికలాంగులు కడుపునిండా రెండుపూటలా పప్పుతోనో, కూరతోనో కొంచెం అన్నం తినడానికి ఎంత ఖర్చువుతుందని ఉద్యమనాయకుడిగా ఉన్నప్పుడు, మన గౌరవ ముఖ్యమంత్రిగారు లెక్కలు తీస్తే, రూ. 778 నెలకు ఒక వ్యక్తికి ఖర్చవుతుందని తేలింది. తిండి, మందులు, వగైరా ఖర్చులకోసం పెన్షన్‌ను రూ.1000 చేద్దామని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎవరైనా ముసలివారు కావలసిందే. ముసలితనంలో ఎవరూ ఇబ్బందులను ఎదుర్కోకూడదు. భర్తను కోల్పోయిన ఆడబిడ్డకు ఇబ్బంది కలగకూడదని, వికలాంగులకు కూడా ఇబ్బందులు ఉండరాదనే ఉద్దేశ్యంతో రూ. 200 నుంచి రూ. 1000, రూ. 500 నుండి రూ. 1500 కి, పెన్షన్‌ను పెంచి, ఈ రాష్ట్రప్రభుత్వం దాదాపు 33 లక్షల మందికి నేడు పెన్షన్లు ఇస్తున్నదని నేను గర్వంగా తమరిద్వారా చెబుతున్నాను. గత ప్రభుత్వాలు 32 లక్షలమందికి పెన్షన్లు ఇస్తే, నేడు మనం 33 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాము. గత ప్రభుత్వం పెన్షన్లపై రూ. 870 కోట్లు ఖర్చుచేస్తే, ఈప్రభుత్వం రూ. 4 వేలకోట్లు సంవత్సరానికి ఖర్చుచేస్తోందని ఈ సందర్భంగా తమరిద్వారా నేను మనవిచేస్తున్నాను. గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ, ఒక్క పథకం కూడా అమలుకావడం లేదని అన్నారు. వారి నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో నేను చెప్పిన సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదా అనే విషయాన్ని ఒక్కసారి వారు ఆత్మవిమర్శ చేసుకోవాలని, నేను ఈ సందర్భంగా తమరిద్వారా వారిని కోరుతున్నాను.

తెలంగాణ జిల్లాల్లో బీడీ కార్మికులు చాలామంది ఉన్నారు. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ మరియు మెదక్ జిల్లాల్లో చాలా ఎక్కువగా బీడీ కార్మికులు ఉన్నారు. గత ఎన్నికలు సందర్భంలో ఈనాటి గౌరవ ముఖ్యమంత్రిగారు, పార్లమెంటు సభ్యులు శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మగారు ఇద్దరూ కూడా మా బాల్కొండ నియోజకవర్గంలో ఉన్న మోర్తాడు అనే మండలానికి ప్రచారానికి వచ్చినపుడు, ఈ నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్య ఏమిటి, ఈ ప్రాంతంలో మనం ఎవరికి సహాయపడాలి అని గౌరవ ముఖ్యమంత్రిగారు అడిగారు. బాల్కొండ నియోజకవర్గంలో 33 నుంచి 35 వేల మంది, నిజామాబాద్ జిల్లాలో లక్షకు పైగా బీడీ కార్మికులుంటారని, బీడీలు తయారుచేస్తూ వారి ఆరోగ్యం కృశించిపోతోందని, బీడీలను తయారుచేయడం ద్వారా వారికి వస్తున్న వేతనం చాలా తక్కువగా ఉంటుందని, వారికి ఏదైనా జీవనభృతిలాగా మనం ఇవ్వగలిగితే వారందరికీ చాలా లాభం చేకూరే విధంగా చేసినవారమవుతామని పార్లమెంటు సభ్యులు కవితమ్మగారు, నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే, అప్పటికప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ఎంత ఖర్చవుతుందని లెక్కవేసి ఆనాడు మోర్తాడు బహిరంగ సభలో బీడీ కార్మికులకు రూ. 1000 జీవనభృతిని ఇస్తామని, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఈనాడు ఆ పథకాన్ని కూడా మన రాష్ట్రంలో అమలుచేసుకుంటున్నామని నేను తమరిద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను. ఇప్పటికి పూర్తయిన సర్వేప్రకారం దాదాపు 1.80 లక్షలమంది బీడీ కార్మికులకు నెలకు రూ. 1000 చొప్పున జీవనభృతిని ఇవ్వడం జరుగుతోంది. ఇంకా సర్వేచేసి ఆ జీవనభృతి రానివారికి కుడా ఇచ్చే ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తున్నది. ఆ పద్దు క్రింద రూ. 188 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించినందుకు నేను ఆర్థికశాఖామంత్రిగారికి తమరిద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మహిళా, శిశుసంక్షేమం విషయానికి వస్తే, హైదరాబాదులో మహిళలు, వేధింపులు, ఈవ్‌టీజింగ్ మొదలైన సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి వాటిని కంట్రోల్‌చేయడం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు "షీటీమ్స్" ఏర్పాటుచేయడం జరిగింది. ఆ "షీటీమ్స్" నేడు బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయి. ఈవ్‌టీజింగ్ చేసేవారిని నేడు కఠినంగా శిక్షించడం జరుగుతోంది.

అదేవిధంగా, గర్భిణీలకు, బాలింతలకు,శిశువులకు పౌష్టికాహారాన్ని అందించే ఒక కార్యక్రమం నేడు రాష్ట్రంలో అమలవుతోంది. గతంలో మహిళలకు, శిశువులకు ఇచ్చిన పాలు, గుడ్ల క్వాంటిటీని పెంచి, ఇంతకుముందే మన ఆర్థికశాఖామంత్రిగారు చెప్పినట్లు, ఐసీడియస్ పథకం క్రింద బడ్జెట్‌ను రూ. 17 వేల కోట్లు నుంచి రూ. 8 వేల కోట్లకు కేంద్రప్రభుత్వం తగ్గించినా, మన రాష్ట్రప్రభుత్వం వెనుకకు పోకుండా వారందరికీ పౌష్టికాహారం క్వాంటిటీని పెంచి, వారికోసం ఈ బడ్జెట్‌లో మహిళా, శిశుసంక్షేమానికి రూ. 711 కోట్లు కేటాయించడం శుభపరిణామమని నేను తమరిద్వారా మనవిచేస్తున్నాను. మహిళలకు, శిశువులకు

పౌష్టికాహారాన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు అందిస్తారు. అంగన్‌వాడీ కార్యకర్తలు చేసే కష్టానికి తగిన వేతనాలు రావడంలేదని భావించి, అంగన్‌వాడీ వర్కర్లకు నేడు రూ. 4,200 వేతనం ఉంటే, ఆ మొత్తాన్ని రూ. 7 వేలకు పెంచడం కోసం ఈమధ్యనే గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. అదేవిధంగా, అంగన్‌వాడీ హెల్పర్లకు రూ. 2,450 ఉంటే, ఆ మొత్తాన్ని నెలకు రూ. 4,500 పెంచడం జరిగింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు వంట వండడంకోసం అంగన్‌వాడీ కార్యకర్తలు వంటపాత్రలు లేవంటే, వాటిని కొనుగోలు చేయడం కోసం ప్రతి కేంద్రానికి రూ. 1000 చొప్పున ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కేటాయించిందని ఈసందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

ఆహారభద్రత విషయానికి వస్తే, మనిషికి 4 కిలోల చొప్పున, ఒక కుటుంబానికి 20 కిలోలు మాత్రమే బియ్యాన్ని సీలింగ్ రూపంలో గత ప్రభుత్వాలు అందించేవి. ఎటువంటి సీలింగ్ లేకుండా కుటుంబంలో ఎంతమంది ఉన్నా, మనిషికి 6 కిలోల చొప్పున బియ్యాన్ని రాష్ట్రంలో సుమారు 2.90 కోట్లమందికి ఈ ప్రభుత్వం సరఫరా చేస్తోంది. ఇంతకుముందు గౌరవ సభ్యులు డా.లక్ష్మణ్‌గారు కూడా చెప్పారు. కేంద్రం 1.90 కోట్ల మందికే ప్రొవిజన్ ఇచ్చినా, ఈ రాష్ట్రప్రభుత్వం అదనంగా మరో కోటి మందికి 6 కిలోల చొప్పున బియ్యాన్ని సరఫరా చేస్తోందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పిల్లలు హాస్టళ్లలో పురుగుల అన్నం, నీళ్లచారు తినవలసి వచ్చిందని, ఆ బాధలను తాను స్వయంగా అనుభవించానని మన ఆర్థికశాఖామంత్రిగారు ఎంతో ఆవేదనతో చెప్పారు. కాబట్టి హాస్టళ్లలో ఉండే విద్యార్థుల కోసం దేశంలోనే ఎక్కడాలేని విధంగా మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందరికీ సన్నబియ్యం, మంచి కూరగాయలతో భోజనాన్ని పెట్టించాలనే ఉద్దేశ్యంతో రూ. 2,200 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించడం నిజంగా చాలా గొప్పవిషయమని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. హాస్టల్‌లో ఉండే పిల్లలకోసం ప్రభుత్వం చేస్తున్న కృషి గౌరవ ప్రతిపక్షసభ్యులకు కనిపించడం లేదా? ఆర్థికశాఖామంత్రిగారిని వారు అభినందించి ఉంటే చాలా బాగుండేది. మంచిని మంచి అని చెప్పడానికి కూడా ఎందుకు వెనుకకు పోతున్నారో వారు ఆలోచించుకోవాలని నేను ఈ సందర్భంగా వారికి గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర గురించి మీకు తెలుసు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 42 రోజులపాటు సకలజనుల సమ్మెను ముందుండి నడిపించి, తెలంగాణ ఉద్యమవేడిని ప్రపంచానికి చాటిచెప్పి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం తెలంగాణ ఉద్యోగ సంఘాలు ముఖ్యభూమికను పోషించాయి. అటువంటి తెలంగాణ ఉద్యోగులకు ఈదేశంలోనే ఎక్కడా లేని విధంగా 43 శాతం ఫిట్‌మెంట్‌ను తెలంగాణ ఉద్యోగులకు ఈరాష్ట్రప్రభుత్వం ఇచ్చి వారిని గౌరవించుకున్నదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. మనం ఇచ్చిన తర్వాత పక్క రాష్ట్రం వారు కాపీ కొట్టారు, అది వేరే విషయం. సంవత్సరానికి రూ. 6,500 కోట్లు భారమైనా తెలంగాణ ఉద్యోగులు బాగుండాలని, వారి సంక్షేమంకోసం ఎంతైనా ఫర్వాలేదని గౌరవ ముఖ్యమంత్రిగారు దృఢంగా నిర్ణయం తీసుకున్నందుకు ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలంగాణ ఉద్యోగుల తరపున నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

**1.30 మ.** వ్యవసాయం గురించి ఇక్కడ ఉన్న మనకందరికీ తెలుసు. మన గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయానా రైతు కాబట్టి వారికి వ్యవసాయం అంటే ఇష్టం. రైతుల ఇబ్బందుల గురించి వారికి బాగా తెలుసు. గత ప్రభుత్వాలు పంటలు నష్టపోయిన రైతులకు గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచి వారికి ఇవ్వాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఇవ్వలేదు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రెండు నెలలోపే పాత బకాయిల కింద రూ.480 కోట్లు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా ఇచ్చిన ఘనత కేసీఆర్ గారికే దక్కింది. ప్రత్యేకంగా నిజామాబాద్ జిల్లాలో మూడు నియోజకవర్గాల రైతులనుంచి ఎర్రజొన్నలు కొనుగోలుచేసి రైతులకు డబ్బులు చెల్లించకపోవడానికి సంబంధించి 2007లో ఎర్రజొన్న రైతులు చేసిన ఉద్యమంలో కేసీఆర్ గారు కూడా భాగస్వాములుగా ఉన్నారు. 2007 అంటే దాదాపు ఏడు సంవత్సరాల క్రితం బకాయిల కింద రూ.11.50 కోట్లు రైతులకు ఇచ్చిన సంగతిని కూడా గుర్తుచేస్తున్నాను. గత సంవత్సరం రైతుల రుణాలను పూర్తిగా ప్రభుత్వం మాఫీ చేసింది. రూ.17వేల కోట్ల రుణమాఫీ చేస్తూ మొదటి విడతగా రూ.4200కోట్లు ఒకే ఒక్క చెక్‌ద్వారా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ సంవత్సరం కూడా రెండో విడతను చెల్లించేందుకు హామీ పత్రాన్ని కూడా ఇవ్వడం జరిగింది. రుణంతోబాటు వడ్డీని కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని రైతులందరికీ హామీ ఇవ్వడం జరిగింది. కొన్ని సాంకేతిక కారణాలవల్ల కొంతమందికి వర్తించలేదు, కానీ ఆ సమస్యను కూడా పూర్తిగా అధిగమిస్తాం.

హైదరాబాదు నగరంలో వినియోగించే కూరగాయలలో కేవలం 15శాతం మాత్రమే మన రాష్ట్ర రైతులు పండిస్తున్నారు. 85శాతం

కూరగాయలు పక్క రాష్ట్రాల నుంచి మన నగరానికి వస్తున్నాయి. ఈ విషయాన్ని గమనించిన ముఖ్యమంత్రిగారు తెలంగాణలో గ్రీన్ హౌస్ ఫార్మింగ్ చేయాలని, మన రైతులే కూరగాయలు పండించి లాభాలబాటలో ఉండాలని నిర్ణయించి నగరానికి చుట్టుపక్కల 100కి.మీ. వరకు గ్రీన్ హౌస్ ఫార్మింగ్‌కు ముందుకొచ్చే రైతులకు 75శాతం సబ్సిడీ అందించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. గ్రీన్‌హౌస్ ఫార్మింగ్‌కు ఎకరాకు రూ.32లక్షలు ఖర్చు అవుతుండగా ప్రభుత్వం 25లక్షలు సబ్సిడీగా ఇస్తున్నది. రైతు తన సొంత డబ్బులు గానీ లేదా బ్యాంకు నుంచి రుణం తీసుకొని తన వాటాగా రూ.7లక్షలు వెచ్చించి గ్రీన్‌హౌస్ ఫార్మింగ్‌లో కూరగాయలు సాగుచేస్తే సంవత్సరానికి అన్ని ఖర్చులు పోను పది నుంచి పదిహేను లక్షల రూపాయలు ఆదాయం సముపార్జించే అవకాశముంది. గ్రీన్‌హౌస్ ఫార్మింగ్‌కు ప్రస్తుత బడ్జెట్‌లో రూ.250కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నాను.

తెలంగాణలో ప్రాజెక్టులు తక్కువ కాబట్టి నీటిలభ్యత తక్కువ. నీటిని పొదుపుగా వాడుకొని ఎక్కువ దిగుబడి సాధించాలి. డ్రిప్ సౌకర్యాన్ని తెలంగాణలో విరివిగా వాడుకలో లేదు కాబట్టి డ్రిప్ ఇరిగేషన్‌కు ఇంతకు ముందున్న 50శాతం సబ్సిడీని పెంచి 80శాతం సబ్సిడీ ఇవ్వడంతోబాటు గతంలో రెండున్నర ఎకరాలకు సీలింగ్ ఉండగా దానిని 12ఎకరాలకు పెంచడం జరిగింది. అందుకోసం బడ్జెట్‌లో రూ.200కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నాను. రైతులు పండించిన పంటను నిల్వచేసుకొనే సౌకర్యం లేక పంట నూర్పిళ్ల సమయంలోనే కల్లాలలోనే చాలా తక్కువ ధరకు అమ్ముకోవడం జరుగుతున్నది. రైతులు తమ పంటలను నిల్వచేసుకొని మంచి ధర వచ్చినపుడు అమ్ముకొన్నచో రైతులు ప్రయోజనం పొందుతారు కాబట్టి 16లక్షల మె.ట. సామర్థ్యంతో రాష్ట్రంలో గోదాములు నిర్మించడానికి రూ.800కోట్లతో ఈ ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నది. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు మార్కెటింగ్ శాఖమంత్రి శ్రీ హరీశ్‌రావును అభినందిస్తున్నాను. మా నియోజకవర్గం బాల్కొండలో 30లక్షల టన్నులు నిల్వచేసేందుకు అవసరమైన గోదాములకు మంజూరు వచ్చింది. బాల్కొండ నియోజకవర్గ ప్రజల తరుపున మంత్రి శ్రీ హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మనది కొత్త రాష్ట్రం కాబట్టి నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నదని ప్రభుత్వం గుర్తించింది. ఐటి శాఖమంత్రి కెటిఆర్ గారి సారథ్యంలో ఐటి రంగం బాగా పురోగమిస్తున్నది. కమలనాథన్ కమిటీ ఉద్యోగుల విభజన తరువాత మన రాష్ట్రంలో ఏర్పడే ఖాళీలను వెంటనే భర్తీ చేయడం జరుగుతుంది. అయినా రాష్ట్రంలో ఇంకా నిరుద్యోగ యువత ఉంటుంది కాబట్టి వారికి కేవలం మాన్యుఫ్యాక్చరింగ్ రంగం అభివృద్ధి చెందితేనే ఉద్యోగావకాశాలు పెరుగుతాయనే ఉద్దేశంతో మన రాష్ట్రంలో పరిశ్రమలను ఎక్కువగా స్థాపించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా మంచి పాలసీని మన రాష్ట్రంలో తీసుకొచ్చారు. టిఎస్ఐపాస్ చట్టం పేరు మీద సింగిల్ విండో వితౌట్ గ్రిల్ అనే నినాదంతో పూర్తి పారదర్శకతతో పారిశ్రామిక రంగాన్ని ప్రమోట్ చేయాలని, పరిశ్రమలు స్థాపించాలనే ఔత్సాహికులకు ఏకగవాక్ష విధానంద్వారా అనుమతులివ్వడమే కాకుండ ముఖ్యమంత్రి కార్యాలయమే అన్ని వ్యవహారాలు ప్రత్యక్షంగా చూసుకుంటూ ఎక్కడా అవినీతి గానీ, అలసత్వం కానీ లేకుండా చేస్తుండడంతో పారిశ్రామికవేత్తలు ఆ విధానాన్ని బ్రహ్మాండంగా మెచ్చుకుంటున్నారు. సిఐఐ, ఫ్యాప్సీ, తెలంగాణ ఇండస్ట్రియల్ ఫోరంతోబాటు చాలామంది ఇతరులు కూడా మన రాష్ట్రం తీసుకొచ్చిన విధానాన్ని హర్షిస్తున్నారు. టిఎస్ఐపాస్ చట్టంలో టిఎస్ఎయిడ్ అనే పథకం కింద ఎస్సీ, ఎస్టీలలోని ఔత్సాహికులను ప్రోత్సహించాలని, వారిని కూడా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. దీనిలో భాగంగా గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను చెల్లించాల్సిన రూ.484కోట్ల బకాయిలను ఈ ప్రభుత్వం చెల్లించింది. పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో రూ.990కోట్లు కేటాయించడానికి నేను స్వాగతిస్తున్నాను.

సమైక్యరాష్ట్రంలో తెలంగాణలో విద్యుత్ రంగం పూర్తి నిర్లక్ష్యానికి గురైంది. కొన్ని అనివార్య కారణాలవల్ల ఇక్కడ విద్యుదుత్పత్తి చేసుకోలేకపోయాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత విభజన చట్టంలో పొందుపరచిన విధంగా మన రాష్ట్రానికి రావలసిన విద్యుత్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మనకు ఇవ్వవలేదు. గత పంట కాలంలో రైతులు విద్యుత్ లేక అష్టకష్టాలు పడుతుంటే రూ.1500కోట్లు వెచ్చించి కొనుగోలు చేసి రైతులను ఆదుకొన్న సంగతి గుర్తు చేస్తున్నాను. 2016 సంవత్సరానికి విద్యుత్‌రంగాన్ని బాగా అభివృద్ధి చేసుకొని రైతులకు రోజుకు తొమ్మిది గంటలు, 2017 సంవత్సరానికి రోజుకు పన్నెండు గంటలు, 2018 నాటికి 24 గంటలూ విద్యుత్ సరఫరా అందించే విధంగా, కనురెప్పపాటు కూడా రాష్ట్రంలో విద్యుత్ అంతరాయం లేకుండా చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతున్నది. జెన్‌కో-బిహెచ్ఇఎల్ భాగస్వామ్యంతో 6000మె.వా.

సామర్థ్యం కలిగిన విద్యుదుత్పత్తి కేంద్రాన్ని స్థాపించడానికి జి-టు-జి అంటే గవర్నమెంట్ టు గవర్నమెంట్ పథకం కింద ఒప్పందం చేసుకోవడం జరిగింది. ప్రభుత్వంలో పారదర్శకతకు, ముఖ్యమంత్రిగారి సఫలతకు ఇదొక నిదర్శనం. సమైక్యరాష్ట్రంలో గత పాలకులు ఎక్కువగా ప్రైవేట్ విద్యుత్‌రంగాన్ని ప్రోత్సహించడంతో ప్రైవేట్ రంగంలో విద్యుదుత్పాదన కేంద్రాలు స్థాపించినవారు లాభపడ్డారు. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం జి-టు-జి కింద బిహెచ్‌ఇఎల్‌తో ఒప్పందం కుదుర్చుకొనడం జరిగింది కాబట్టి సభ్యులందరూ గమనించి ముఖ్యమంత్రిగారికి అభివందనలు తెలపాలని కోరుతున్నాను.

గౌరవ ప్రతిపక్షనాయకులు జానారెడ్డిగారు మాట్లాడుతూ జైపూర్‌లో, భూపాలపల్లిలో 2200 మె.వా. సామర్థ్యంతో మేం అధికారంలో ఉన్నప్పుడు విద్యుదుత్పత్తి కేంద్రాలు స్థాపించకపోతే ఇపుడు వినియోగంలోకి వచ్చేది కాదని వారన్నారు. కానీ వాటిని ఎపుడు స్థాపించినా ప్రస్తుత ముఖ్యమంత్రిగారు అధికారం చేపట్టకపోతే మరో నాలుగైదు సంవత్సరాలవరకు మనకు వాటినుంచి విద్యుత్ అందేది కాదు. గత 30, 40 సంవత్సరాలుగా చూసింది అదే. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రిగారు విద్యుదుత్పత్తి కేంద్రాలకు వెళ్లి తనిఖీలు చేసి ఏ రోజుకు ఆరోజు పనుల్లో ప్రగతిని నిరంతరం సమీక్షిస్తూ మానిటర్ చేయడంవలనే మన రాష్ట్రంలో వచ్చే సీజన్‌కు 2200మె.వా. విద్యుత్ రాబోతోందని తెలియజేస్తున్నాను.

తెలంగాణలో మైనర్ ఇరిగేషన్ రంగంలోనే ఎక్కువ సాగవుతున్నది. సమైక్యరాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలోని మైనర్ ఇరిగేషన్‌ను చిన్నాభిన్నం చేసి, నిర్లక్ష్యం చేసి సాగునీరు అందకుండా కుట్రలు జరిగాయి. కాకతీయుల పరిపాలనా కాలంలో దాదాపు 260 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో చెరువులు తవ్వించగా గత పాలకులవలన ఆ చెరువుల నీటినిల్వ సామర్థ్యం 40 టీఎంసీలకు పడిపోయింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తికావడానికి దగ్గరగా ఉన్నాయో వాటిని వెంటనే పూర్తిచేస్తూ, తెలంగాణాకు ప్రాణాధారమైన మైనర్ ఇరిగేషన్ రంగంలోని గొలుసుకట్టు చెరువుల వ్యవస్థను పునరుద్ధరించుకొంటేనే మనకు లాభం కలుగుతుందరన్న ఉద్దేశంతో మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని నిజామాబాద్‌లోని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలోని 45వేల చెరువులలో ప్రతి సంవత్సరం తొమ్మిది వేల చెరువులను పునరుద్ధరించుకుంటే గతంలోలాగా మరలా 260టీఎంసీల నీటిని నిల్వచేసుకొనే విధంగా అంటే సుమారు నాగార్జునసాగర్ నిల్వ సామర్థ్యంతో సమానంగా చేసుకొంటే తెలంగాణలోని రైతాంగానికే కాకుండా తెలంగాణలో తాగునీటికి కొరత లేకుండరా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలిగే విధంగా మిషన్‌కాకతీయకోసం గత బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి అందుకోసం రూ.2080కోట్లు చిన్ననీటిపారుదల రంగానికికేటాయించడాన్ని నేను స్వాగతిస్తున్నాను. మొత్తంగా నీటిపారుదల రంగానికి రూ.8500కోట్లు కేటాయించడాన్ని గొప్పగా భావిస్తున్నాను.

గత ఆర్థిక సంవత్సరంలో రహదారుల అభివృద్ధిలో ముఖ్యంగా గ్రామీణప్రాంతాల్లో బి.టి. రోడ్లు గత 5 సంవత్సరాల క్రితం నిర్మించినవి బాగా దెబ్బతిని ఉంటే వాటిని రెన్యూవల్ చేసే విధంగా రాజకీయాలకు అతీతంగా అన్ని నియోజకవర్గాల్లో చేయడం జరుగుతుంది. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి సింగిల్ రోడ్డు ఉంటే వాటిని డబుల్ రోడ్డుగా అప్‌గ్రేడ్ చేసేందుకు, గ్రామీణ రోడ్లను పూర్తిగా బాగుచేసేందుకు ఆర్ అండ్ బి శాఖకు, పంచాయతీరాజ్ శాఖకు గత ఆర్థిక సంవత్సరంలో రూ.15వేల కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం పరిపాలనానుమతి ఇచ్చింది. టెండర్లు తెరచి చాలావరకు పనులు ప్రారంభమైన సంగతి కూడా గమనించాలి. ప్రస్తుత బడ్జెట్‌లో రోడ్లు భవనాల శాఖకు రూ.4980కోట్లు, పంచాయతీరాజ్‌కు రూ.2420కోట్లు కేటాయించడాన్ని నేను స్వాగతిస్తున్నాను. రహదారుల అభివృద్ధి గురించి మీకు తెలుసు.

1.45 ప. మండల హెడ్‌క్వార్టర్స్ నుండి డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌కు సింగల్ లైనుగా ఉన్నటువంటి రోడ్లను డబుల్ లైన్ల రోడ్లను ఏర్పరచుకోవడానికి, పంచాయతి రాజ్ మరియు ఆర్ అండ్ బి ల్లో ఉన్నటువంటి గ్రామీణ రోడ్లన్నింటిని మెరుగుపరుచుకునేందుకు గత సంవత్సరం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 15వేల కోట్లు కేటాయించి, అడ్మినిస్ట్రేషన్‌నకు సంబంధించిన జీ. ఓ.ను విడుదల చేయడం జరిగింది. ఆ రోడ్లకు సంబంధించిన టెండర్లు చాలా వరకు పూర్తియ్యాయి. చాలా వరకు రోడ్ల పనులు కూడా మొదలైన విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ రోడ్ల కొరకు ఆర్ అండ్ బి కి రూ.4,980 కోట్లు మరియు పంచాయతి రాజ్‌కి రూ.2,420 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నానని తెలియజేశారు. 'వాటర్ గ్రిడ్ పథకం' ముఖ్యమంత్రి గారి మానస పుత్రిక. గౌరవ మంత్రివర్యులు కేటీఆర్ గారు చెప్పినట్లుగా ముఖ్యమంత్రి గారు 18 సంవత్సరాల క్రితం ఎమ్మెల్యేగా ఉన్నటువంటి సందర్భంలోనే 120 గ్రామాల్లోని ఇంటింటికి కూడా ఇంటిలోపలికి శుద్ధమైన నీరు వచ్చే విధంగా నల్లా కలెక్షన్స్ ఇచ్చిన ఘనత మా కేసీఆర్ గారిదే అని మనవి చేస్తున్నాను. 18 సంవత్సరాల క్రితమే ఎమ్మెల్యేగా

120 గ్రామాలకు నీరిందించిన కేసీఆర్ గారు ఇప్పుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, తండాకి, పట్టణాల్లోని ప్రతి ఇంటికి కూడా శుద్ధమైన మంచి నీటిని అందించాలని, నా ఆడపడుచులకు నెత్తిన బింద పెట్టుకొని వెళ్లి మంచి నీళ్లు తెచ్చుకునే దుస్థితి రాకుండా ఉండాలనే ఉదాత్తమైన ఆలోచనతో రాష్ట్రంలోని ప్రతి ఇంటిలోకి వారు కోరుకున్న చోట నల్లా కలెక్షన్‌ను పెట్టి పరిశుద్ధమైన త్రాగు నీళ్లిచ్చే పనిని ఈ 4 సంవత్సరాల్లో పూర్తి చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లను కూడా అడగనని తెలిపిన మొగోడు. దేశ చరిత్రలోనే అంతటి మొనగాడైన రాజకీయ నాయకుడు ఎవ్వరు లేరని మనవి చేసుకుంటున్నాను. మంత్రి గారు చెప్పిన విధంగానే ప్రభుత్వం ఈ హామికి కట్టుబడి ఉండి ఈ బడ్జెట్‌లో రూ.4వేల కోట్లను కేటాయించడాన్ని పూర్తిగా స్వాగతిస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తూ, పేదవాళ్లు ప్రభుత్వ ఆసుపత్రికే వైద్యానికి వెళ్తారని, ఆ ప్రభుత్వ ఆసుపత్రిలను మెరుగుపరిస్తేనే పేదవాళ్లకు సరైన వైద్యం లభిస్తుందని భావించి ప్రభుత్వ ఆసుపత్రులను బాగు చేయాలనే యోచనలో భాగంగా ఉస్మానియా ఆసుపత్రికి రూ.100కోట్లు, గాంధీ ఆసుపత్రికి రూ.100 కోట్లు, నిమ్స్ ఆసుపత్రికి రూ.135 కోట్ల రూపాయలు, నిజామాబాద్ జిల్లా లోని మెడికల్ కాలేజీ మరియు ఆసుపత్రికి రూ.92 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నాను. గతంలో 108 అంబులెన్స్ వాహనాలు 337 ఉండగా పేద ప్రజలందరికి కూడా మేలైన వైద్య సేవలు అందించాలని, ఇప్పుడున్న వాహనాలు సరిపోవని వాటని 506కు పెంచడం జరిగింది. అదే విధంగా 104 సర్వీసులను కూడా పెంచడం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. గత ప్రభుత్వాలు వైద్యం విషయంలో 24 జిల్లాలకు కలిపి రూ.3 వేల కోట్లు పైగా డబ్బులను కేటాయించలేదు. కానీ, మా తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యం 10 జిల్లాల కొరకు రూ.4,932 కోట్లు కేటాయించడాన్ని హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నాను. అదే విధంగా మరొక ప్రాధాన్యమైన అంశం విద్యా రంగం. తల్లిదండ్రులు పిల్లలకు మంచి ఉద్యోగాలు, భవిష్యత్ ఉండాలనే ఉద్దేశంతోనే పిల్లలను చదివిస్తారు. కానీ, నేడు రాను రాను ఇంజనీరింగ్ విద్యలో ప్రమాణాలు పడిపోతున్నాయని, విద్యార్థులకు ఉద్యోగావకాశాలు తగ్గిపోతున్నాయని ఇంజనీరింగ్ విద్యను పరిశ్రమలకు అనుసంధానించి, పరిశ్రమలకు అవసరమైన విధంగా విద్యార్థులను తీర్చిదిద్ది, వాళ్లకు మంచి ఉద్యోగాలు కల్పించాలనే చితశుద్ధితో ప్రభుత్వం పనిచేస్తుంది. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం పాత్రను ఎవ్వరవు కూడ మర్చిపోలేనటువంటిది. ఉస్మానియానే కేంద్ర బిందువుగా చేసుకొని ఉద్యమం సాగిన రోజులు కూడా ఉన్నాయి. అంత గొప్పదైన యూనివర్సిటి గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల లెక్చరర్లకు, సిబ్బందికి జీతాలు కూడా ఇచ్చే పరిస్థితిలో లేదు. కావున, ఆ విశ్వవిద్యాలయాన్ని ఆదుకొనేందుకై బడ్జెట్‌లో రూ.238 కోట్లు కేటాయించడం చాలా ఆహ్వానించదగిన పరిణామం. అదే విధంగా రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు రూ.261 కోట్లు కేటాయించడం జరిగింది. అత్యధిక ప్రాధాన్యతనిస్తూ విద్యారంగానికి రూ.11,216 కోట్లు కేటాయించినందుకు ఆర్థిక మాత్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. శాంతి భద్రతలను మెరుగుపర్చడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తున్నదని, దానిలో భాగంగా హైదరాబాదు నగరంలో గతంలో ఉన్నటువంటి డొక్కు పోలీసు జీపుల, వాహనాల స్థానంలో ఇన్నోవా కార్లను సమకూర్చడం జరిగింది. హైదరాబాద్ నగరంలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరిగినా 10నిమిషాల వ్యవధిలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునే విధంగా పోలీసులకు 15వేల నూతన మోటార్‌సైకిళ్లను సమాకుర్చడం జరిగింది. అదే విధంగా జిల్లాల్లో ఉండే పోలీసు స్టేషన్ల కోసం 550 జీపులను సమకూర్చి, వాటికోసం ఈ బడ్జెట్‌లో రూ.271కోట్లను కేటాయించడం జరిగింది. హైదరాబాదు నగరంలో ఒక లక్షసిసి కెమెరాలను ఏర్పాటు చేయడం కోసం తగిన నిధులను ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం కేటాయించింది. గతంలో క్షిదారులు కంప్లైంట్ చేయడానికి పోలీసు స్టేషన్‌కు వెళితే కాగితాల ఖర్చు కోసం పోలీసులు రూ.100, రూ. 200 క్షిదారుల నుంచే తీసుకునే వారు. అటువంటి అధ్వాన్నస్థితి పోగట్టాలని ముఖ్యమంత్రి గారు రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పోలీస్ స్టేషన్ల మెయింటెనెన్స్ నిమిత్తమై నగరాల్లో ఉండే పోలీస్ స్టేషన్లకు రూ.75 వేలు, జిల్లాల్లో ఉండే పోలీస్ స్టేషన్ల కొరకు రూ.50వేల , గ్రామాల్లో ఉండే పోలీసు స్టేషన్లకోసం రూ. 25వేల చొప్పున ప్రతి నెల స్టేషన్ ఖర్చుల కొరకు డబ్బులను ఇవ్వాలని నిర్ణయించినందుకు ఈ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. గౌరవ ప్రతిపక్ష సభ్యులకు వారి వారి నియోజకవర్గాల్లో కొత్త కొత్త పోలీసు జీపులు కనిపిస్తున్నప్పటికి కూడా వారు ప్రభుత్వాన్ని అభినందించకపోవడం నాకు చాలా బాధాకరంగా ఉంది.

( కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అడవులు నశించి పోయి తెలంగాణ రాష్ట్రం వర్షాభావ పరిస్థితులు ఎదుర్కోవడాన్ని మనందరం చూస్తున్నాము. ప్రకృతి, వర్షాలు బాగుంటునే సమాజం కూడా బాగుంటుంది. మొక్కలను పెంచుకొని, అడవులను అభివృద్ధి చేసుకోవాలని, పోయిన వర్షాలు ఏవిధంగానైనా

మరల కురువాలని, ముఖ్యమంత్రి గారు కృత నిశ్చయంతో 'హరిత హారం' అనే కార్యక్రమాన్ని చేపటడ్డం జరిగింది. ఈ బడ్జెట్‌లో 'హరితహారం' కొరకు రూ.325 కోట్లు కేటాయించడం జరిగింది. 3,300 నర్సరీల్లో 41 కోట్ల మొక్కల పెంచే కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగుతున్నది. ప్రభుత్వం అతి తొందరలోనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ గా వారం రోజుల పాటు ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించున్ననది. ఈ 41 కోట్ల మొక్కలను రాష్ట్రమంతంటా కూడా నాటుకొని, వాటిని సంరక్షించుకొని 'హరిత తెలంగాణ'ను ఏర్పర్చుకొని పోయిన వర్షాలను మరల తెచ్చుకునేందుకు సభ్యులందరు కూడా సహకరించాలని సభా పూర్వకంగా వేడుకొంటున్నాను. ప్రస్తుతం హైదరాబాదులో ఎక్కడ చూసిన ట్రాఫిక్ రద్దీ, త్రాగునీటి కొరత కనబడుతుంది. ఈ పరిస్థితులు పోవాలని ముఖ్యమంత్రి గారు హైదరాబాదును ట్రాఫిక్ ఫ్రీ నగరంగా మార్చాలని, నగరంలో 5 స్కై వేస్ కొరకు , సిగ్నల్ ఫ్రీ సర్కిల్స్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో 1,600 కోట్ల రూపాయలతో ప్రణాళికలను కూడా రూపొందిచడం జరిగింది. నగరంలో ఉన్న త్రాగు నీటి ఎద్దడిని నివారించడానికి కృష్ణా మూడో ఫేజు ద్వారా 90 MGD, గోదావరి నుంచి 175 MGD ల నీటిని కూడా తొందర్లోనే నగరానికి తేవడానికి మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. నగరవాసుల త్రాగు నీటి అవసరాల కొరకు హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ కు రూ.1000 కోట్లు, జిహెచ్ఎమ్‌సి కి రూ.526 కోట్లు, మెట్రో రైలు పనుల కొరకు రూ.416 కోట్లను ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కేటాయించినందుకు ఆర్థికశాఖామాత్యుల గారిని అభినందిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ప్రశస్తి గాంచిన పవిత్రమైన 'యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహ స్వామి' దేవాలయాభివృద్ధి కొరకు యాదగిరి గుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటిని'' ఏర్పరచి దాని కొరకు ఈ బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా మరల వచ్చే బడ్జెట్‌లో కూడా రూ.100 కోట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పినందుకు ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దయతో ఈ ప్రభుత్వం , ముఖ్యమంత్రి గారు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. కష్టాల్లో ఉన్నటువంటి ఆర్.టి.సి ని కూడా రక్షించుకోవాలని ఈ బడ్జెట్‌లో ఆర్.టి.సి. కి రూ.400 కోట్లు కేటాయించడం చాలా అభినందనీయం. రాష్ట్రంలోని అన్నివర్గాలకు, అన్ని రంగాలకు అభివృద్ధికి సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షమేరకు, కేసీఆర్ గారి నాయకత్వంలో ఇంత చక్కటి బడ్జెట్‌ను రూపొందించిన ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ గారికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. నేను ఈ బడ్జెట్‌ను సంపూర్ణంగా మరియు హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. అదేవిధంగా అన్ని పార్టీల నాయకులను కూడా ఈ బడ్జెట్‌కు మద్దతు పలకాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet at 9.30 a.m., tomorrow.

(Then the House adjourned at 1.59 p.m., to meet again at 9.30 a.m., on Monday, the 16th March, 2015)